AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 166 | శుక్రవారం 9, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00






## సీఎంగా నేను కేసీఆర్‌ను కూడా కలుస్తా

కేఆర్ఎంబికి ప్రాజెక్ట్‌లను అప్పగించింది గత ప్రభుత్వమే

సాగర్‌ను జగన్ పోలీసులతో ఆక్రమించారు

విజయసాయిరెడ్డి .. నాన్ సీరియస్ పొలిటిషన్...

ఎల్‌వోపీ మార్పు స్పీకర్ నిర్ణయం

సభలో కులగణన తీర్మానం

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

2లో

## లెక్కల పద్దు కాదు... భవిష్యత్‌కు నమూనా

- ప్రజల కోసమే ఈ ప్రభుత్వం
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు
- ప్రగతిభవన్.. ప్రజాభవన్‌గా అందుబాటులోకి
- ప్రజాపాలనలో గ్రామ సభలు
- నియతృత్వ పోకడల అధ్యయనం ముగిసింది
- రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రయత్నం
- యువతకు ఇచ్చిన హామీల అమలు
- గవర్నర్ తమిళిసై

వార్త 2లో



"రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేశారని, నియంతృత్వ పోకడలను జనం తుదముట్టించారని, స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని, సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని కోరుకున్నారని, ఇందుకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ అన్నారు. గురువారం తెలంగాణ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాకవి కాళోజీ మూడు కోట్ల తెలంగాణ ప్రజల కోసం రచించిన కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు."



## నిరాశ మిగిల్చిన గవర్నర్ ప్రసంగం

ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదు

రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాటా లేదు

ప్రజావాణి తుస్సుమంది

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం

ప్రమాణ స్వీకారాన్ని ముందుకు జరిపి..

హామీల అమలును వాయిదా వేశారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కల్పించలేక పోయిందన్నారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. మహా లక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఎప్పటి నుంచి ఇస్తారో గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదన్నారు.

వార్త 2లో

## అసెంబ్లీ ఆవరణలో కేటీఆర్, రాజగోపాల్‌రెడ్డి మధ్య ఆసక్తికర చర్చ..



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీ అవరణలో మాజీ మంత్రి కేటీఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. రాజగోపాల్ రెడ్డిని చూసిన కేటీఆర్ 'మీకు మంత్రి పదవి ఎప్పుడు వస్తుంది?' అని ప్రశ్నించారు. మీ లానే మాకు ఫ్యామిలీ ఎఫెక్ట్ పడుతుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఫ్యామిలీ పాలన కాదు.. మంచిగా పని చేస్తే కీర్తి ప్రతిష్ఠలు వస్తాయని కేటీఆర్ అన్నారు. ఎంపీగా మీ కూతురు కీర్తి పోటీ చేస్తుందా.. సంకీర్త్ పోటీ చేస్తున్నారా? అని కేటీఆర్ అడిగారు. దయచేసి తనను కాంట్రవర్సీలోకి లాగవద్దంటూ రాజగోపాల్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు.



## ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు భద్రత పెంపు

వార్త 2లో

## ఎంపీగా పోటీపై రాజాసింగ్ క్లారిటీ



2లో



## బీజేపీ శాసనసభ పక్షనేతగా ఏలేటి మహేశ్వరరెడ్డి?

వివరాలు 2లో..

## అధికారంలోకి వచ్చినా అబద్ధాలు వీడని కాంగ్రెస్

### ఎమ్మెల్సీ కవిత



అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ అబద్ధాలను వదలడం లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రాష్ట్ర గీతం గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సీఎం రేవంత్ ఒక్కసారి కూడా చెయ్యెత్తి జై తెలంగాణ అనలేదని విమర్శించారు. సింగరేణి ఉద్యోగ మేళా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యల నేపథ్యంలో హైదరాబాద్ లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.

వార్త 2లో



## ఆయన్ను డీజీపీగా ఎందుకు కూర్చోబెట్టారు?

వార్త 2లో

## నాడు రాష్ట్రం కోసం...నేడు రాష్ట్ర హక్కుల కోసం కేసీఆర్

వార్త 8లో

## ప్రధాని మోదీ కులంపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్ర మోదీ కులంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఒడిషాలోని ఝూర్సుగుడలో రాహుల్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ఓబీసీ క్యాటగిరీలో జన్మించలేదని, గుజరాత్‌లోని తేలి కులంలో ఆయన జన్మించారని చెప్పారు. 2000 సంవత్సరంలో ఆ కులాన్ని బీజేపీ ఓబీసీ క్యాటగిరీలో చేర్చిందని అన్నారు. మోదీ సాధారణ కులంలోనే జన్మించారని, స్వతహాగా ఓబీసీ కాదని రాహుల్ ఆరోపించారు. మోదీ ఓబీసీగా జన్మించనందునే ఆయన తన జీవితాంతం కులగణన నిర్వహించేందుకు అనుమతించరని అన్నారు. ఇక రాహుల్ యాత్ర గురువారం ఒడిషా నుంచి చత్తీస్‌ఘఢ్‌లోకి ప్రవేశించనుంది.



## హోంమంత్రిని కావాలని ఉంది..

వార్త 2లో

# లెక్కల పద్దు కాదు...భవిష్యత్‌కు నమూనా

**ప్రజల కోసమే ఈ ప్రభుత్వం**
**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు**
**ప్రగతిభవన్.. ప్రజాభవన్‌గా అందుబాటులోకి**
**ప్రజాపాలనలో గ్రామ సభలు**
**నియతృత్వ పోకడల అధ్యయనం ముగిసింది**
**రాష్ట్రాన్ని పునర్‌నిర్మించే ప్రయత్నం**
**యువతకు ఇచ్చిన హామీల అమలు**
**గవర్నర్ తమిళిసై**



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేశారని, నియంతృత్వ పోకడలను జనం తుదముట్టించారని, స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని, సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని కోరుకున్నారని, ఇందుకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ అన్నారు. గురువారం తెలంగాణ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాకవి కాళోజీ మూడు కోట్ల తెలంగాణ ప్రజల కోసం రచించిన కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభవన్ వద్ద గత సర్కార్ ఏర్పాటు చేసిన కంచెను తొలగించిందని తెలిపారు. దీంతో ప్రజాభవన్‌లో ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలకు అనుమతి లభించిందన్నారు. ప్రగతిభవన్.. ప్రజాభవన్‌గా అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వం ప్రజా సమస్యలను తెలుసుకుంటోందన్నారు. ప్రజాపాలనలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

**ప్రజల కోసమే ఈ ప్రభుత్వం**

తెలంగాణాలో ప్రజల కోసం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం పని చేస్తోందని, నియతృత్వ పోకడల అధ్యయనం ముగిసిందని, ఈ ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తోందని గవర్నర్ తమిళిసై స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను సకాలంలో అమలు చేస్తామని గవర్నర్ హామీ ఇచ్చారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికి 15 కోట్ల ట్రిప్పుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. త్వరలో మరో 2 గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. అర్హులైనవారికి రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని గవర్నర్ స్పష్టంచేశారు.

**అప్పుల కుప్పగా మార్చారు**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అప్పగించిందని తమిళిసై అన్నారు. ధనిక రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని పునర్ నిర్మించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. దశాబ్దకాలంలో నష్టపోయిన సంస్థలను తిరిగి బాగు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. గత సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతామని హామీ ఇచ్చారు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా కొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని ప్రకటించారు. విద్యలో ఉద్యోగం సాధించేలా యువత నైపుణ్యాలను పెంచుతామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, వికలాంగ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని, చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీ తీసుకొస్తామన్నారు. వెయ్యి ఎకరాల్లో 10-12 ఫార్మా విలేజీల క్లస్టర్ల ఏర్పాటును ప్రతిపాదిస్తామని, సమగ్ర డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని గవర్నర్ తమిళసై వివరించారు. 50 నుంచి 100 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తామని, రూ.2వేల కోట్లతో ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక టెక్నాలజీ కేంద్రాలుగా మారుస్తామని, క్రీడారంగంలో అగ్రగామిగా రాష్ట్రాన్ని మార్చుతామని, త్వరలోనే రాష్టంలో కులగణన చేపడుతామని, ఈ బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు, భవిష్యత్తుకు నమూనా అని గవర్నర్ విశదీకరించారు.

# ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు భద్రత పెంపు

**అమరావతి,అక్షిత ప్రతినిధి :**

ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు ప్రభుత్వం భద్రత పెంచింది. ఇప్పటి వరకు ఆమెకున్నా వన్ ప్లస్ వన్ భద్రతను 2 ప్లస్ 2 భద్రతకు పెంచినట్లు వైఎస్ఆర్ జిల్లా ఎస్పీ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. షర్మిల అభ్యర్థన మేరకు ఈ భద్రత పెంచినట్లు ఆయన పేర్కొన్నారు.వైఎస్ షర్మిల తనకు భద్రత కల్పించడం లేదంటూ గత రెండు రోజులుగా ఆమె ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకు పడుతున్నారు. తనకు కీడు చేసేందుకే ఏపీ ప్రభుత్వం భద్రత ఇవ్వడం లేదని ఘాటుగానే విమర్శలు చేశారు. ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకోకపోవడ వెనుక చెడు చేయడమే లక్ష్యంగా కనిపిస్తుందని ఆమె ఆరోపించారు. ప్రజలకు, ప్రతిపక్షాలకు రక్షణ కల్పించలేని వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్యంగా వ్యవహరించడం లేదంటూ మండిపడ్డారు. తనకు 4 ప్లస్ 4 భద్రత కల్పించాలని కోరగా ఆలస్యంగానైనా స్పందించిన ప్రభుత్వం 24 గంటల్లో షర్మిలకు భద్రతను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం విశేషం.

# ఆయన్ను డీజీపీగా ఎందుకు కూర్చోబెట్టారు?

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆమె విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ యువతకు న్యాయం చేయలేదు. వారి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. మా ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా పూర్తి కాలేదు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన వాళ్లు ఇప్పుడు మాపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మహేందర‌రెడ్డి( నియామకం జరిగి రెండు వారాలే అయింది. 36 ఏండ్లుగా ఆయన వివిధ హోదాల్లో పనిచేశారు. ఆయన ఏమైనా లిక్కర్ స్కాం చేశారా? పేపర్లు లీక్ చేశారా? అవినీతి మరకే ఉంటే ఆయనను మీ ప్రభుత్వ హయంలో డీజీపీగా ఎందుకు కూర్చోబెట్టారు? సింగరేణి నిధులను సిరిసిల్ల, గజ్వేల్‌కు తరలించుకుపోయిందెవరు? నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను మేం తీసుకుంటాం. మాట నిలబెట్టుకుంటామనే మాపై అక్కసుతో విమర్శలు చేస్తున్నారు" అని అన్నారు.

# హోంమంత్రిని కావాలని ఉంది..

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ లాబీలో రాజగోపాల్ రెడ్డి మీడియాతో కాసేపు చిట్ చాట్ చేశారు. కేసీఆరే దగ్గరుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ను బీజేపీలోకి పంపుతారన్నారు. వాళ్ళను వాళ్ళు కాపాడుకోడానికి బీజేపీలో బీఆర్ఎస్ వాళ్లు చేరుతారన్నారు. తనకు హోం మంత్రి కావాలని ఉందని.. బీఆర్ఎస్ వాళ్లను జైలుకు పంపాలని కోరికగా ఉందన్నారు. కేసీఆర్‌ని గద్దె దించేందుకు కాంగ్రెస్‌కి వచ్చానని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

# ఎంపీగా పోటీపై రాజాసింగ్ క్లారిటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎంపీగా పోటీపై బీజేపీ ఎమ్మెల్యే రాజసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జహీరాబాద్ ఎంపీగా పోటీ చేయమని పార్టీ చెప్తోందని... కానీ తనకు ఎంపీగా పోటీ చేసే ఆసక్తి లేదని స్పష్టం చేశారు. హిందూ రాజ్యం స్థాపన కోసం దేశవ్యాప్తంగా పని చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. శాసనసభాపక్షనేత పదవిపై ఆసక్తి లేదన్నారు. ఎవరో ఒకర్ని.. ఫ్లోర్ లీడర్‌గా త్వరగా ఎంపిక చేస్తే బావుంటుందని అభిప్రాయపడ్డారు. ఫ్లోర్ లీడర్ ప్రకటన ఆలస్యం మంచిది కాదన్నారు. బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్ళాం కాబట్టి.. బీసీ ఎమ్మెల్యేను ఫ్లోర్ లీడర్‌గా నియమించాలని బీజేపీ జాతీయ నాయకత్వం అనుకుంటోందన్నారు. బండి సంజయ్ కోసం కరీంనగర్ లోకసభ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తానని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలిస్తే సికింద్రాబాద్ కూడా ప్రచారం చేస్తానని ఎమ్మెల్యే రాజాసింగ్ వెల్లడించారు.

# సీఎంగా నేను కేసీఆర్‌ను కూడా కలుస్తా

**కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించింది గత ప్రభుత్వమే**
**సాగర్‌ను జగన్ పోలీసులతో ఆక్రమించారు**
**విజయసాయిరెడ్డి .. నాన్ సీరియస్ పొలిటిషన్...**
**ఎల్‌వోపీ మార్పు స్పీకర్ నిర్ణయం**
**సభలో కులగణన తీర్మానం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను కలుస్తానంటూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చా ట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "సీఎంగా నేను కేసీఆర్‌ను కూడా కలుస్తా" అని అన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించింది గత ప్రభుత్వమే అని అన్నారు. సాగర్‌ను జగన్ పోలీసులతో ఆక్రమించారని... అప్పుడు కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ప్రతిరోజు 12 టీఎంసీలను ఏపీ తీసుకుని వెళుతుంటే.. కేసీఆర్ అడ్డుకోలేదన్నారు. బేసిన్‌లు లేవు భేషజాలు లేవని కేసీఆర్.. ఆయన కమిట్‌మెంట్ చేసుకున్నారని ఆరోపించారు. కృష్ణా బేసిన్‌లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని సీఎం అన్నారు.

**విజయసాయిరెడ్డిపై ఇలా...**

మరో మూడు నెలలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతు ందంటూ రాజ్యసభలో ఏపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు సీఎం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. "విజయ సాయి రెడ్డి .. నాన్ సీరియస్ పొలిటిషన్... అలాంటి వాళ్ళను పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అంటూ ముఖ్యమంత్రి కామెంట్స్ చేశారు.

**ఎల్‌వోపీ మార్పుపై...**

బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయం మార్పుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎల్‌వోపీ మార్పు స్పీకర్ నిర్ణయం అని తెలిపారు. సభలో కులగణన తీర్మానం ఉంటుందన్నారు. అంశాలు చర్చించాల్సిన అవసరం అనుకుంటే సభను పొడిగించవచ్చని స్పీకర్ గడ్డం ప్రసాద్ చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# నిరాశ మిగిల్చిన గవర్నర్ ప్రసంగం




**ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదు**
**రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాటా లేదు**
**ప్రజావాణి తుస్సుమంది**
**రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం**
**ప్రమాణ స్వీకారాన్ని ముందుకు జరిపి..**
**హామీల అమలును వాయిదా వేశారు**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కల్పించలేకపోయిందన్నారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఎప్పటి నుంచి ఇస్తారో గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదన్నారు. రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాటా లేదన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిపై ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేలు ఇచ్చే విషయాన్నీ ప్రస్తావించలేదన్నారు. గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ గురించి మాత్రమే చెప్పారు. మేనిఫెస్టో అంశాల గురించి ఎక్కడా చెప్పలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, గవర్నర్ ప్రతిష్ట దిగజార్చిందన్నారు. ప్రజావాణి తుస్సుమన్నదని విమర్శించారు. ప్రజావాణిలో రోజూ సీఎం స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామన్నారు. మొదటి రోజు తరువాత సీఎం మొహం చాటేశారని విమర్శించారు. ప్రజావాణికి రోజుకొక మంత్రి వెళ్తారన్నారు.. అదీ లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు దరఖాస్తులు తీసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కలెక్టర్లు దరఖాస్తులు తీసుకునేవారని వెల్లడించారు. ప్రజావాణి గురించి గర్నవర్‌తో అర్థసత్యాలు చెప్పించారన్నారు. ఆరు గ్యారంటీల్లో 13 హామీలున్నాయని చెప్పారు. మహాలక్ష్మి పథకంలో మూడు చెప్పి ఒక గ్యారంటీ అమలుచేశామని చెబుతారా అని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ అమలు లోపభూయిష్టంగా ఉన్నందునే గవర్నర్ ప్రసంగంలో చెప్పించలేదన్నారు. నిర్దిష్ట సమయంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రైతులకు ఇచ్చిన నాలుగు హామీలు అమలు చేయడం లేదని చెప్పారు. డిసెంబర్ 9న అధికారంలోకి వస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే ప్రమాణ స్వీకారాన్ని ముందుకు జరిపి.. హామీల అమలును వాయిదా వేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. వంద రోజుల్లో 60 రోజులు పూర్తయ్యాయి, ఇంకా 40 రోజులే ఉన్నాయని గుర్తుచేశారు. మరో పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుంది.. అప్పటివరకు సాగదీసి హామీల అమలు వాయిదా వేయాలని ప్రభుత్వం చూస్తున్నదని విమర్శించారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే హామీల అమలు గురించి గవర్నర్ ప్రసంగంలో ఉండేదన్నారు.

# అధికారంలోకి వచ్చినా అబద్ధాలు వీడని కాంగ్రెస్

## ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ అబద్ధాలను వదలడం లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రాష్ట్ర గీతం గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సీఎం రేవంత్ ఒక్కసారి కూడా చెయ్యెత్తి జై తెలంగాణ అనలేదని విమర్శించారు. సింగరేణి ఉద్యోగ మేళా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యల నేపథ్యంలో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహం తనలా ఉందని సీఎం అంటున్నారని, తానూ తెలంగాణ ఆడబిడ్డనే కదా అని ప్రశ్నించారు. అయినా తెలంగాణ తల్లి విగ్రహం గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం ఏంటన్నారు.టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి తక్షణమే తొలగించాలని కవిత డిమాండ్ చేశారు. ఆయనపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై త్వరలో గవర్నర్‌ను కలుస్తామని తెలిపారు. మాజీ డీజీపీపై జ్యుడిషియల్ విచారణ జరపాలన్నారు. మహేందర్ రెడ్డిపై రేవంత్ రెడ్డి గతంలో దుర్భాషలాడారని గుర్తుచేశారు. టీఎస్‌పీఎస్సీలో ఆంధ్రా వ్యక్తిని సభ్యుడిగా నియమించారని ఆరోపించారు. రాజకీయ నేపథ్యం ఉన్న పాల్వాయి రజనిని మెంబర్‌గా ఎలా నియమిస్తారన్నారు.రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలయ్యాయని చెప్పారు. విద్యుత్ సంస్థల్లో ఆంధ్రప్రదేశ్ వాళ్లను డైరెక్టర్లుగా నియమించారని విమర్శించారు. చంద్రబాబు డైరక్షన్‌లో తెలంగాణ ప్రభుత్వం నడుస్తున్నట్లుందని ఆరోపించారు. అర్హత లేని వ్యక్తులను సలహాదారులుగా నియమించారని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీకి ఏపీ అడ్వైజర్ ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తరపున ఓటుకు నోటు కేసును వాదించిన లాయర్లకు ప్రభుత్వం తరపున జీతాలిస్తున్నారని చెప్పారు.సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలిచ్చామని చెప్పారు. జీఎం స్థాయిలో చేయాల్సిన పనిని సీఎం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా 400 ఉద్యోగాలు ఇచ్చినట్లు అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తాము ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారని వెల్లడించారు. సింగరేణిలో ఉద్యోగాల సంఖ్యను పెంచేందుకు గత బీఆర్ఎస్ సర్కార్ ప్రయత్నించిందని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో సింగరేణి ఉద్యోగాల్లో కోత విధించారని గుర్తుచేశారు.

# టీఎస్ యుటిఎఫ్ నూతన అధ్యక్ష, ప్ర.కార్యదర్శులుగా....! కృష్ణమూర్తి ,కనకయ్య..ఏకగ్రీవ ఎన్నిక...!!

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక స్పృహ కలిగిన సంఘంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్రంలో అగ్రగామిగా ఉందని జిల్లా అధ్యక్షులు పెచ్చిట్టి. చంద్రశేఖర్ రావు అన్నారు.గురువారం బచ్చన్నపేట మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక కొరకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నూతన ప్రభుత్వం తమ ఎన్నికల మానిఫెస్టో లోని వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎస్ రద్దు ,నూతన నియామకాలు చేపట్టాలని ,ఆగిపోయిన ప్రమోషన్స్ ,బదిలీల షెడ్యూల్ ను విడుదల చేయాలని కోరారు పి ఆర్ సి నివేదికను త్వరితగతిన పూర్తి చేసి అమలు పరచాలని ,పెండింగ్లో ఉన్న 3 డి ఎ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు అలాగే 317 అమలు వల్ల స్థానికత కోల్పోయినవారిని వారి సొంత జిల్లాలకు పంపించే విధంగా కొన్ని మార్పులు చేయాలని కోరారు. ఉపాధ్యాయ ,సమస్యల పరిష్కారం కొరకు టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు అనంతరం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు. మాదిశెట్టి కృష్ణమూర్తి.
ప్రధాన కార్యదర్శిగా కనకయ్య.
ఉపాధ్యక్షులు నరసింహా రావు,నర్సమ్మ
కోశాధికారిగా కనకయ్య,
కార్యదర్శులుగా రమేష్,
సురేష, నవీన్,
సంజయ్, నాగేందర్,
ఆడిట్ కమిటీ కన్వీనర్గా
సద్గుణా చారి కన్వీనర్.బాలకిషన్
కల్చరల్ కమిటీ కన్వీనర్ గణేష్, స్వప్న,
క్రీడల కమిటీ కన్వీనర్గా వీర్యా నాయక్
కన్వీనర్ శేఖరయ్య లు ఎన్నికయ్యారు.



# కోదాడలో సిటీ యూనియన్ బ్యాంక్ సేవలు ప్రారంభం

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**





ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకం, మన్ననలు పొందాలని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి.సుబ్బారావు వర్తక సంఘం అధ్యక్షులు గాదంశెట్టి. శ్రీనివాసరావులు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ యూనియన్ బ్యాంకు 777 వ శాఖ ను సంస్థ చీఫ్ మేనేజర్ మోహన సుందరం, తెలంగాణ రీజనల్ మేనేజర్ నరేష్ లతో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. గత 12 దశాబ్దాల నుండి దేశవ్యాప్తంగా 777 శాఖలను కలిగిన సిటీ యూనియన్ బ్యాంక్ ప్రజలకు నమ్మకమైన సేవలు అందించడం అభినందనీయం అన్నారు. సిటీ యూనియన్ బ్యాంకు లో తక్కువ వడ్డీతో విద్యా, వ్యాపార, బంగారం,గృహ, వాహన,వ్యవసాయ, అనుబంధ రంగాలకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించుకొని ఉపాధి అవకాశాలు పెంచుకునేందుకు రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా డిపాజిట్లపై ఖాతాదారులకు అధిక వడ్డీని ఇస్తున్నామని ఇట్టి అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్రాంచ్ మేనేజర్ సత్య కుమార్, ఖమ్మం సీనియర్ మేనేజర్. రమేష్, విజయ్ కుమార్, సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ సందీప్ కుమార్, నల్గొండ మేనేజర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పట్టా అందించి మానవత్వం చాటుకున్న మాజి వార్డ్ నెంబర్ ఇరిగి.రవి.



**అక్షిత, తిరుమలగిరి (సాగర్)**

తిరుమలగిరి సాగర్ మండల ప్రధాన కేంద్రం బస్టాండ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బయట చెట్ల కింద నేల మీద కూర్చొని విద్యను అభ్యసిస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ వార్డ్ మెంబర్ ఇరిగి. రవి విద్యార్థులు నేల మీద కూర్చోకుండా ఉండేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ కు పట్టాను అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, సైదిరెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఇరిగి. నాగయ్య, సిద్దావలి హైమద్, మామిడి దుర్గయ్య. తదితరులున్నారు....

# దేశ పాలకుల విధానాలు నేటి యువత కర్తవ్యం అనే అంశంపై సదస్సు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేశ పాలకుల విధానాలు నేటి యువత కర్తవ్యం అనే అంశంపై రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలి ఉల్లా ఖాద్రీ తెలిపారు. గురువారం శివానగర్ సిపిఐ కార్యాలయంలో సదస్సుకు సం బంధించిన కు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సదస్సుకు రాష్ట్రంలో ఉన్న అన్ని యువజన, విద్యార్థి,మేధావి వర్గ బాధ్యులను ఆహ్వానించనున్నట్లు, అదేవిధంగా జాతీయ నేతలు పాల్గొంటారని తెలిపారు ఈ సందర్భంగా మస్క సుధీర్ ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఫయాజ్ జగదీష్ సుమన్ రామన్ అనిల్ మనోజ్ పాల్గొన్నారు.

# గావ్ చలో అభియాన్ విజయవంతం చేద్దాం టి కృష్ణ ప్రసాద్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా గావ్ ఛలో అభియాన్ కో ఆర్డినేటర్ డాక్టర్ వన్నాల వెంకటరమణ మహిళా స్వశక్తి అభియాన్ వరంగల్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ టి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రిపరేటరీ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులమడు గంట రవికుమార్ పాల్గొని కేంద్ర రాష్ట్ర పార్టీలు ఇచ్చిన గావ్ చలో అభియాన్ మహిళా స్వశక్తి అభియాన్ విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశం లో కుసుమ సతీష్, రత్నం సతీష్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్ జిల్లా పదాధికారులు ప్రవాసీలు మహిళా స్వశక్తి అభియాన్ జిల్లా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# గ్రేటర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించండి లేదా రాజీనామా చేయండి.నార్లగిరి రామలింగం మాజీ కార్పొరేటర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాజీపేట,హనుమకొండ ప్రాంతాల్లో కోతులు,కుక్కలు,దోమల స్వైర విహారం అనారోగ్యానికి గురి అయితున్న ప్రజలు పట్టింపు లేని పాలకుల, అధికారుల తీరును నిరసిస్తూ బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం కాజీపేట మినీ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి బైఠాయించారు. ఈ సమస్యను పట్టించుకునే నాథుడే లేడనీ ప్రజలు కుక్కల కాటుకు అనేక చిన్న పిల్లలు ,పెద్దవాళ్లు గురయ్యారు ఈ కుక్కల భయానికి బయట తిరగాలన్న ఇబ్బంది పడుతున్నారనీ డ్రైనేజీలు సరిగ్గా శుభ్రం చేయక దోమల వల్ల మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్నారనీ కోతులతో అనేక ఇబ్బందులు పడుతున్నారనీ మీ వల్ల అయితే వీటికి పరిష్కారం చూపండి లేదంటే రాజీనామా చేసి పక్కకు తప్పుకోండనీ ఇది ప్రజల డిమాండ్ గా భావించి తక్షణ చర్యలు చేపట్టాలని. ఇలాగనే కొనసాగితే బాదితులతో కమిషనర్ ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, హలీం, మణికుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తా - మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

41,42 వ డివిజన్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు నా చివరి శ్వాస వరకు బిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటా,నా పార్టీ కార్యకర్తలు కోసం పనిచేస్తా, మీరు పడ్డా కష్టానికి చేతులు జోడించి నమస్కరిస్తున్న, నా చివరి శ్వాస వరకు నన్ను నమ్ముకున్న నా కార్యకర్తలు కోసం కార్యకర్తలే నా బలం, కార్యకర్తలకు ఎం చిన్న హాని జరిగిన ఊరుకునేది లేదు ఎంతటికైనా కొట్లాడటానికి సిద్ధం,వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నా గుండెల్లో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది,నా ఎన్నికల్లో కార్యకర్తలు చాలా కష్ట పడ్డారు కష్టపడిన ప్రతి కార్యకర్తకు నా జీవితం మొత్తం రుణపడి ఉంటాను.పార్టీ కి కార్యకర్తలే పునాదులు లాంటి వారు ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది,బిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్ము లాంటి వాళ్లు,కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండి, పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా ప్రతి నిమిషం అందుబాటులో ఉంటాము,అంతేకాకుండా మీకు ఎం చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్లు పోశాల పద్మస్వామి, గుండు చందన పూర్ణ చందర్ ,మాజీ కార్పొరేటర్ కొంతం తార మోహన్, డివిజన్ అధ్యక్షుడు కర్ర కుమార్,ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు,యూత్ తదితరులు పాల్గొన్నారు.

# నా కార్యకర్తకు హాని జరిగిన ఊరుకునే ప్రసక్తే లేదు-మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ ,అక్షిత బ్యూరో :**

26 వ డివిజన్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు కార్యకర్తలకు ఎం చిన్న హాని జరిగిన నేను ఎంతటి వరకు అయినా వస్తా దేనికైనా నేను సిద్ధం నా కార్యకర్తలను కాపాడుకోడానికి నా చివరి శ్వాస బిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటా కేసీఆర్ కేటీఆర్ ఆదేశానుసరమే పని చేస్తా, నన్ను నమ్ముకున్న వారి కోసం నేను ప్రతి నిమిషం వారికి తోడుగా ఉంటా అని నరేందర్ పేర్కొన్నారు... ఈ కార్యక్రమం లో డివిజన్ ఇంచార్జ్ కూచన క్రాంతి,పులి సురేష్,దుర్గేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ ఎలకంటి సతీష్, కూచన రమేష్,రాజేందర్, కుమార్ ముఖ్య నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల పనితీరును పరిశీలించిన జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

గురువారం ఉదయం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలను సందర్శించి పారిశుద్ధ కార్మికుల పనితీరును బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి రోజూ రహదారులు, మురుగు కాలువలను మరియు కాలనీ రోడ్లను శుభ్రం చేయాలని, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎంసి ఎస్ ఎస్ అజీమ్ ఉద్దీన్, ఎస్ ఎఫ్ ఏ బాలకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం సద్వినియోగం చేసుకోండి

**- రామన్నపేట వై ఎస్ ఎంపీపీ నాగటి ఉపేందర్**



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి నీర్నెముల గ్రామంలో దర ఖాస్తులలు స్వీకరిస్తున్నారని నాగటి ఉపేందర్ తెలిపారు. అదే విధంగా మండలంలో వున్నా అన్ని గ్రామాల్లో దర ఖాస్తులలు స్వీకరిస్తున్నారని అని అన్నారు.200 యూనిట్లకు లోబడి వినియోగించే అర్హులైన వినియోగదారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లుల జీరాక్స్ కాపీలను విద్యుత్ బిల్లుల వసూలు కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. ఆయా గ్రామ పంచాయతీల్లోనూ విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాల్లో రేషన్, ఆధార్ కార్డులు, విద్యుత్ బిల్లుల జీరాక్స్ కాపీలను అందజేయాలని ఆయన కోరారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు**

**- విద్యుత్ సిబ్బందికి ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలు అందజేయండి**

**- నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు**

**- కూనూరు సాయి కుమార్ గౌడ్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం జరుగుతుందని, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు అధికారులే నేరుగా లబ్దిదారుల ఇంటికి వచ్చి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను సేకరిస్తారని తెలిపారు.

# పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

లింగోజిగూడా డివిజన్ పరిధిలోని పలు కాలనీల నందు దాదాపు 1 కోటి 27 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు చే కలిసి పాల్గొన్నారు .దానిలో బాగంగా గ్రీన్ పార్క్ కాలనీ రోడ్డు నెంబర్ 1 నుంచి 17 వరకు (30 ఫీట్ రోడ్డు) సీ.సీ .రోడ్డు మరమ్మతుల పనులకు శంకుస్థాపన. అంచనా వ్యయం 92 లక్షల రూపాయలు, శ్రీరాం నగర్ కాలనీ నందు నూతన కమ్యూనిటి హాల్ పనులకు శంకుస్థాపన. అంచనా వ్యయం 35 లక్షల రూపాయలు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రీన్ పార్క్ కాలనీ యొక్క ఎఫ్.టీ.ఎల్. సమస్యలు గత వారం రోజుల క్రితం కలెక్టర్ సమావేశంలో వారి యొక్క కార్యాలయంలో వివరించడం జరిగింది అని త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుంది అని తెలిపారు. .కలెక్టర్ సానుకూలంగా స్పందించారు అని సుధీర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇప్పుడు శంకుస్థాపన చేసిన పనులు వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, తిలక్ రావు,రాకేష్, ఆశిష్, వెంకట్ రెడ్డి మరియు కాలనీ వాసులు జగన్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, మధుసూదన్, అంజయ్య గౌడ్,రామచందర్ మరియు డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# జీడిపల్లి ఉర్సు జాతరను సందర్శించిన తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో శ్రీ హజ్రత్ ఖాజా బందేనవాజ్ 63 వ ఉర్సు జాతరను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య, ఎం. డి ఖాజామోనుద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూరమళ్ళ సుభాష్, తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముత్యాల రమేష్, చీమల్ల సతీష్, సుమన్, గణేష్, కిషోర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# చెంపపెట్టు !

కుట్రలు, కుతంత్రాలు, డబ్బు సంచులు, వేధింపులతో ప్రజాస్వామ్యాన్ని హననం చేసి, రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే బిజెపి దివాళాకోరు రాజకీయాలకు బలపరీక్షలో జార?ండ్ ముక్తిమోర్చా నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ విజయం ఓ చెంపపెట్టు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల వద్దకు వెళ్లి వారి మద్దతు పొందాల్సిందే. అందుకు భిన్నంగా రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టి తమ పంచన చేరేలా చేయడం, లొంగకపోతే అణచివేసేందుకు దర్యాప్తు సంస్థలను వినియోగించడం, జైలులో పెట్టడం.. బిజెపి పాలనలో షరామామూలుగా సాగిపోతోంది. జార?ండ్ 2000లో ఏర్పడగా, చంపయీ సోరేన్ 12వ ముఖ్యమంత్రి. అస్థిరత



రాజ్యమేలే ఆ రాష్ట్రంలో జెఎంఎం నేతృత్వంలోని కాంగ్రెస్, ఆర్‌జెడి కూటమి 81 స్థానాలకుగాను 48 స్థానాలతో స్పష్టమైన మెజారిటీతో 2019లో ఎన్నికైంది. ఆదివాసీలందరూ హిందువులేనంటూ సంఘ్పరివార్ ప్రచారం చేస్తుండగా, వారిని ప్రత్యేక మతస్థులుగా గుర్తించాలని హేమంత్ డిమాండ్ చేస్తున్నారు. హేమంత్ సోరేన్ ప్రభుత్వాన్ని ఏదో ఒకసాకుతో పడగొట్టేందుకు బిజెపి చేయని కుట్రల్లేవు. గనులు కేటాయింపులో అవినీతికి పాల్పడ్డారంటూ ఆయనను శాసన సభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని గవర్నర్‌కు ఫిర్యాదు చేయడంతోపాటు 2022 సెప్టెంబర్‌లో అవిశ్వాసం పెట్టి బిజెపి అభాసుపాలైంది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ స్వయంగా రంగంలోకి దిగి ఆపరేషన్ ఆకర్ష్, కమలాలు నడిపినా జెఎంఎం సంకీర్ణం సమిష్టిగా ఆ కుయుక్తులను తిప్పికొట్టింది. లక్షల కోట్లు దోచుకున్న వారు, విదేశాలకు పారిపోయిన వారి జోలికి, లైంగిక వేధింపులుసహా క్రిమినల్ నేరాలకు పాల్పడిన వారి జోలికి వెళ్లని దర్యాప్తు సంస్థలు ముఖ్యమంత్రిగా ఉన్న హేమంత్ సోరేన్‌ను 30 గంటలపాటు వెంటాడాయి. ఆయన కనిపించకుండా పోయారంటూ ఇడితోపాటు బిజెపి గగ్గోలు పెట్టాయి. ఆయనను ప్రశ్నించడం ఆలస్యం కావడం వల్ల కల్లోలాలేవీ జరిగిపోవు. ఇంతకంటే తీవ్రమైన నేరాలున్న నేతలే బిజెపి పెద్దల ఆశీస్సులతో అస్సాంసహా పలు రాష్ట్రాల్లో రాజ్యమేలుతున్నారు. సిఎంగా ఉన్నప్పుడే అరెస్టు చేసి రాష్ట్రపతి పాలన విధించడం ద్వారా సార్వత్రిక ఎన్నికల్లో 14 ఎంపి స్థానాల్లో మెజారిటీ స్థానాలను వశం చేసుకోవాలన్న బిజెపి ఎత్తులను హేమంత్ చిత్తు చేశారు. అరెస్టు మెమోపై సంతకం చేసేందుకు నిరాకరించి, చంపయీ సోరేన్ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం చేసుకున్నారు. అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కేంద్రం కక్షపూరిత రాజకీయాలను తేటతెల్లం చేసింది. తనపై అవినీతి ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడంతోపాటు జార?ండ్‌లోనే ఉండనని తేల్చిచెప్పారు. ఆదివాసీలను అంటరానివారిగా చూస్తున్నారని, గిరిజనులు ఎదగకుండా కుట్రలు పన్నుతున్నారని విమర్శలు ఎక్కుపెట్టారు. తాను ఏడవనని, సరైన సమయంలో ప్రతి కుట్రకూ సమాధానం చెబుతానని ప్రతినబూనారు.ఎవరు నేరం చేసినా శిక్షించాల్సిందే! కానీ మోడీ హయాంలో దర్యాప్తు సంస్థల తీరు దారుణంగా ఉంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఎ) కింద ఇడి 5,500 కేసులు నమోదుచేస్తే%శా% నేరారోపణ రేటు 23. వాటిలో 25 కోర్టుల్లో ఉన్నాయి. వారిలో రాజకీయ నేతలెవరూ లేరు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మంత్రులను జైలులో పెట్టడం, సిఎంకు సమన్లు పంపడం, బిజెపిలో చేరాలంటూ ఒత్తిడి చేశారని, ఎమ్మెల్యేల కొనుగోలుకు కుట్ర పన్నారని కేజ్రీవాల్ ఆరోపణలు%శా% కేంద్రం వేధింపులను తేటతెల్లం చేస్తున్నాయి. పార్టీలను చీల్చడం, సిఎంలను మార్చడం, వీలైతే సిఎం కుర్చీలో కూర్చోవడం, లేకపోతే రిమోట్ ప్రభుత్వాలను నడపడం రివాజుగా సాగుతున్న బిజెపికి జార?ండ్ పరిణామాలు చెంపపెట్టు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కేరళ, తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా మితిమీరి జోక్యం చేసుకోవడం, దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించడం, నిధులు తొక్కిపెట్టడం వంటి చర్యలను బిజెపి ఇప్పటికైనా నిలిపివేయాలి. వీటిపై ఢిల్లీలో పోరాడేందుకు కేరళలోని వామపక్ష ప్రభుత్వం సన్నద్ధమవుతుండగా, డిఎంకె ప్రభుత్వం మద్దతు పలకడం ముదావహం. బిజెపియేతర పార్టీలన్నీ కేంద్రం కుట్రలను తిప్పికొట్టేందుకు, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడడానికి ఐక్యంగా కదలాలి.

## భారత్‌కు ఏఐలో శిక్షణ

### 2025కల్లా 20 లక్షల మందికి నైపుణ్యం


### మైక్రోసాప్ట్ సీఈవో సత్యా నాదెళ్ల

ముంబై, :

నానాటికి కృత్రిమ మేధస్సు వినియోగం, అవసరం పెరుగుతున్న నేపథ్యంలో దానిపై దేశీయ యువతకు గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే 2025కల్లా 20 లక్షల మంది భారతీయులకు ఏఐపై నైపుణ్యం పెరిగేలా ట్రైనింగ్ ఇవ్వబోతున్నట్టు మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో, భారత సంతతికి చెందిన సత్యా నాదెళ్ల చెప్పారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన భారత్‌కు వచ్చారు. బుధవారం ఇక్కడ మాట్లాడుతూ.. ఈ కొత్త తరం టెక్నాలజీ అందరికీ సమానమైన వృద్ధిని అందివ్వగలదని అభిప్రాయపడ్డారు. 2025 నాటికి దేశంలో ఏఐ జీడీపీ 500 బిలియన్ డాలర్లను చేరగలదని అంచనా వేశారు. అలాగే ఓవరాల్ జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందన్న ఆశాభావాన్ని కనబర్చారు.

**ఏఐ రెగ్యులేషన్‌కు ఒక్కటై కదలాలి**

కృత్రిమ మేధస్సు నియంత్రణకు సంబంధించి నియమ, నిబంధనల్ని సిద్ధం చేయడానికి భారత్, అమెరికా సహకారం తప్పనిసరి అని, అందుకు ఇరు దేశాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని సత్యా నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఇక అంతకుముందు టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌ను నాదెళ్ల కలిశారు. ఎయిర్ ఇండియాలో ఏఐ వినియోగంపై స్పందించారు. ఐటీసీ, అర్వింద్ సంస్థలతోపాటు ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కూడా ఏఐ టూల్స్‌ను వాడుతున్నట్టు ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కాగా, ఎస్బీఐ చైర్మన్ దినేశ్ ఖారాతోనూ ఆయన ఈ టూర్ లో భాగంగా భేటీ కావాల్సి ఉన్నది. తెలుగువారైన సత్యా నాదెళ్ల పదేండ్ల క్రితం 2014 ఫిబ్రవరి 4న మైక్రోసాఫ్ట్ సీఈవోగా ఎన్నికైన విషయం తెలిసిందే.



# అధిక వడ్డీ ఎఫ్‌డీకి ఆఖరి ఛాన్స్

## ఆర్బీఐ పాలసీ నేపథ్యంలో నిపుణుల మాట

హైదరాబాద్,

దాదాపు రెండేండ్ల నుంచి పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు మరింత పెరిగే అవకాశం లేదని, గరిష్ఠ వడ్డీ రేటుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) చేయడానికి ఇదే చివరి ఛాన్స్ అని ఆర్థిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వ్‌బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) నిర్ణయాల్ని గవర్నర్ శక్తికాంత్ దాస్ ఫిబ్రవరి 8న వెల్లడించనున్న నేపథ్యంలో నిపుణులు వారి అంచనాల్ని వివరించారు. గురువారం నాటి పాలసీ సమీక్షలో ఆర్బీఐ వడ్డీ రేట్లను యథాతథంగా అట్టిపెడుతుందని, కానీ ఇదే తీరు ఎక్కువ కాలం కొనసాగబోదని అన్నారు.తదుపరి రోజుల్లో ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉన్నందున, ఎఫ్‌డీలపై అధికవడ్డీ ఆశించేవారికి ఇదే తగిన తరుణం అని చెప్పారు. ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా బ్యాంకులు వాటి డిపాజిట్, రుణ రేట్లను నిర్ణయించుకుంటాయి. రెపోను పెంచినపుడు ఎఫ్‌డీ రేట్లను పెంచడం, తగ్గించినపుడు కోత పెట్టడం చేస్తుంటాయి. వరుసగా పలు దఫాలు 250 బేసిస్ పాయింట్ల (2.5 శాతం) మేర రెపో రేటును పెంచిన ఆర్బీఐ 2023 ఫిబ్రవరి నుంచి అదేస్థాయి వద్దే కొనసాగిస్తున్నది. ఇప్పుడది 6.5 శాతం ఉంది.

**ఎప్పుడు తగ్గుతాయి?**

ప్రస్తుతానికి ఆర్బీఐ యథాతథ వడ్డీ రేట్ల పాలసీని కొనసాగించినా, విధాన వైఖరిని వెల్లడించే పదం ద్వారా రేట్లు త్వరలో తగ్గుతాయా? లేక తగ్గవా అనే అంశంపై ఒక అంచనాకు రావచ్చని విశ్లేషకులు చెపుతున్నారు. గురువారం నాటి సమీక్షలో రిజర్వ్‌బ్యాంక్ రేట్లు, వైఖరి..రెండింటినీ మార్చబోదని బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఎకానమిస్ట్ మదన్ సబ్నవీస్ చెప్పారు. అధిక ద్రవ్యోల్బణంతో ఆర్బీఐ ఆందోళన చెందుతున్నదని, ఇది తగ్గుముఖం పడుతుందన్న అంచనాలకు వస్తే కేంద్ర బ్యాంక్ తన వైఖరిని మార్చుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ కేర్‌ఎడ్జ్ పేర్కొంది. డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్ఠస్థాయి 5.7 శాతాన్ని అందుకోవడంతో పాటు ఆహారోత్పత్తుల ధరలు రెండంకెల్లో పెరిగాయి.ఇటీవలి పాలసీ ప్రకటనలో ఆర్బీఐ 'విత్‌డ్రాయిల్ ఆఫ్ అకామిడేషన్' అనే పదం వాడుతున్నది. అంటే సరళ పాలసీ విధానాన్ని ఉపసంహరిస్తున్నామని చెప్పడం. దీనిని తాజా ఎంపీసీ సమీక్షలో 'న్యూట్రల్' మార్పుచేస్తే, అధిక వడ్డీ రేట్లు ఇక ఉండవన్న సంకేతాలు ఇవ్వడమే. మార్చి మధ్యనాటికల్లా రబీ పంట మార్కెట్లోకి రావడంతో ఆహారోత్పత్తుల ధరలు తగ్గుముఖం పడతాయని, మరోవైపు ఆర్థికాభివృద్ధికి సైతం ఊతం అందించాల్సి ఉన్నందున ఫిబ్రవరి పాలసీ సమీక్షలో ఆర్బీఐ తన వైఖరిని 'న్యూట్రల్'లోకి మార్చుకుంటుందని అంచనా వేస్తున్నట్టు కేర్ ఎడ్జ్ వివరించింది.

**ఇవే గరిష్ఠ రేట్లు**

రుణ డిమాండ్‌కు తగ్గ డిపాజిట్ల వృద్ధి కొరవడటంతో బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యత తక్కువగా ఉన్నదని, దీంతో త్వరలో స్వల్పకాలిక ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లు పెరిగినప్పటికీ, దీర్ఘకాలిక ఎఫ్‌డీలకు ఇప్పటికే గరిష్ఠ రేట్లు అని, మరింత పెరిగే అవకాశం లేదని ఫిజ్‌డమ్ రీసెర్చ్ అంచనా వేసింది. అలాగే ఈ ఏడాది మధ్య నుంచి ప్రపంచ దేశాల్లో కేంద్ర బ్యాంక్‌లు వడ్డీ రేట్లను తగ్గిస్తాయన్న సంకేతాలు ఇప్పటికే వెలువడ్డాయి. జనవరి పాలసీ సందర్భంగా యూఎస్ ఫెడ్ 2024లో మూడు దఫాలు వడ్డీ రేట్ల కోతలు ఉంటాయని సూచించింది.ఈ నేపథ్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రిజర్వ్‌బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చని అంచనా వేస్తున్నట్టు కేర్‌ఎడ్జ్ తెలిపింది. అప్పటికి ద్రవ్యోల్బణం సైతం 4 శాతానికి దిగివస్తుందని పేర్కొంది. ఇదే అభిప్రాయాన్ని ల్యాడర్‌అప్ వెల్త్ మేనేజ్‌మెంట్ ఎండీ రాఘవేంద్ర నాథ్ వ్యక్తం చేస్తూ యూఎస్ ఫెడ్ రేట్ల కోత ప్రారంభించినపుడు ఆర్బీఐ సైతం ఊరటచెందుతుందని, రుతుపవనాలు సాధారణంగా ఉంటే వచ్చే ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో రేట్లు తగ్గే ఛాన్స్ ఉందన్నారు. రేట్ల తగ్గింపు కనుచూపు మేరలోనే ఉన్నదని ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్ అభిషేక్ కుమార్ అంటూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ద్రవ్యలోటు అంచనాల్ని తగ్గించడం, వచ్చే ఏడాదికి మరింత కుదించడంతో రెపో రేటును దించడం ఎంపీసీకి సులభం అవుతుందని చెప్పారు.



## ఏడాది తర్వాతే హైదరాబాద్ మెట్రో రైల్ విక్రయం


### ఇప్పుడు మా అంచనాలకు తగ్గ విలువ రావడం లేదు

### ఎల్‌టీ సీఎఫ్‌వో శంకర్ రామన్

న్యూఢిల్లీ,

తమ హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఫైనాన్షియల్స్ మెరుగైన తర్వాత విక్రయిస్తామని లార్సన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టీ) చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శంకర్‌రామన్ తెలిపారు. ఒక అంగ్ల దినపత్రికతో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగల కొనుగోలుదార్లు ఉన్నప్పటికీ, వారు మెట్రో ప్రస్తుత నగదు రాబడి ఆధారంగా విలువను ఆఫర్ చేస్తున్నారని, అది ఎల్ అండ్ టీ అంచనాలకు తగినట్టు లేదని వివరించారు. ఎల్ అండ్ టీ తన నాన్-కోర్ ఆస్తులైన హైదరాబాద్ మెట్రోను, పంజాబ్‌లోని నభా పవర్ ప్లాంట్‌ను 2021లో అమ్మకానికి పెట్టింది.తగిన విలువ లభ్యంకాకపోవడంతో ప్రస్తుతం ప్రాజెక్టు బ్యాలన్స్ షీట్‌ను మెరుగుపర్చడంపై దృష్టినిలిపింది. ప్రయాణీకుల సంఖ్యను పెంచుకోవడం తదితర అంశాల కోసం ప్రణాళికల్ని అమలు చేస్తున్నామని, ఒక ఏడాది తర్వాత విక్రయానికి తగ్గరీతిలో ఫైనాన్షియల్స్ మెరుగుపడతాయని భావిస్తున్నామని సీఎఫ్‌వో తెలిపారు.ఇప్పుడు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ద్వారా ప్రయాణించేవారి సంఖ్య రోజుకు 5 లక్షలు దాటింది. మరోవైపు ప్రాజెక్టుకు ఉన్న రుణ భారాన్ని తగ్గించేదిశగా కంపెనీకి తెలంగాణ ప్రభుత్వం రూ. 3,000 కోట్ల వడ్డీ రహిత రుణాన్ని ఇచ్చింది. రుణాన్ని తగ్గించుకునేందుకు ప్రాజెక్టులో భాగంగా ఉన్న 18.5 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంగల స్థలాల్ని నగదు చేయాలని ఎల్ అండ్ టీ భావిస్తున్నది. ఈ ప్రాజెక్టుకు ఉన్న అధిక రుణాన్ని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని శంకర్‌రామన్ చెప్పారు. రాబడులకు దీర్ఘకాలం వేచిచూస్తే సావరిన్ వెల్త్ ఫండ్స్, ఎల్‌ఐసీ, ఇతర బీమా కంపెనీలకు ఈ ప్రాజెక్టు గిట్టుబాటు అవుతుందని అన్నారు.

# భారతరత్న అద్వానీ



హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

కేంద్రం ఈ ఏడాది ఇద్దరు రాజకీయ ఉద్దండులకు సర్వోన్నత పౌరపురస్కారమైన భారతరత్న ప్రకటించింది. అందులో మొదటి వ్యక్తి బీహారీ సామాజికన్యాయ పథనిర్దేశకుడు కర్పూరీ ఠాకూర్ కాగా, రెండో వ్యక్తి హిందూత్వ రాజకీయాలను మలుపు తిప్పిన బీజేపీ దిగ్గజం లాల్‌కృష్ణ అద్వానీ. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ ప్రకటనలు వెలువడ్డాయన్నది తెలిసిన విషయమే. ఈ ఎంపికలు ప్రస్తుత దేశ నాయకత్వ ఆలోచనా ధోరణికి అద్దం పడుతున్నాయని చెప్పకతప్పదు. మందిర్, మండల్ అనే రెండు విభిన్న ధోరణులను సమతూకం చేయాలనే ఆలోచన వీటి వెనుక ఉందనేది వాస్తవం. మరణానంతరం చాలాకాలం తర్వాత ఒకరిని ఎంపిక చేస్తే, మరొకరిని రాజకీయ జీవిత చరమాంకంలో ఎంపిక చేశారు. రాజకీయ సిద్ధాంతాల పరంగా ఇద్దరూ ఉత్తర, దక్షిణ ధ్రువాలు కావడం విశేషం. రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేసి మండల్ రాజకీయాలకు బాటలు వేసిన వ్యక్తి కర్పూరీ ఠాకూర్. అట్టడుగువర్గాల నుంచి వచ్చిన నేత. భారతీయ సోషలిస్టు ఆలోచనా ధోరణికి ప్రతినిధి. అలాగే అయోధ్య రామమందిర డిమాండ్ ప్రబలంగా ముందుకు రావడంలో అద్వానీ నిర్వహించిన రథయాత్ర కీలక పాత్ర పోషించింది. ప్రధాని నరేంద్ర మోదీకంటే ముందరి కాలంలో హిందూత్వ రాజకీయాలకు ప్రతీకలా నిలిచిన నేత. ఆయన ప్రబలంగా ముందుకుతెచ్చిన అయోధ్య రామాలయ డిమాండ్ బీజేపీ రాజకీయ ఉత్థానానికి పునాదులు వేసింది. దీని పర్యవసానంగానే ఈరోజు ఆ పార్టీ జాతీయ రాజకీయాల్లో నిర్ణాయక పాత్ర పోషించే స్థితికి ఎదిగిందనేది నిర్వివాదాంశం. ఈ కోణంలో పరిశీలిస్తే అద్వానీ ఎంపిక పెద్దగా ఆశ్చర్యం కలిగించదు.

బీజేపీ అభ్యున్నతికి ఎంతో తోడ్పాటు అందించిన అద్వానీకి సర్వోన్నత పదవులు ఎప్పుడూ దూరంగానే ఉండిపోయాయి. అటల్ బిహారీ వాజపేయి హయాంలో ఆయన ఉపప్రధానిగా సేవలందించారు. ఒకదశలో ప్రధాని అవుతారని అనుకున్నప్పటికీ ఆ పదవి ఆయనకు రకరకాల కారణాల వల్ల దక్కలేదనేది తెలిసిందే. మరోదశలో ఆయన పేరు రాష్ట్రపతి పదవికి బలంగా వినిపించినప్పటికీ అదీ జరగలేదు. విశ్రాంత జీవితం గడుపుతున్న ఆయన ఇటీవల అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యల కారణంగా హాజరు కాకపోవడం(కావొద్దనడం)పై కూడా చర్చోపచర్చలు జరిగాయి.నూరో పుట్టినరోజుకు దగ్గరగా ఉన్న అద్వానీకి ప్రస్తుతం అవన్నీ అప్రస్తుత విషయాలే కావచ్చు. అయితే ఏనాడూ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి సంకుచిత రాజకీయాల జోలికి ఆయన వెళ్లకపోవడం గమనార్హం. తన జీవితాన్ని బీజేపీ సిద్ధాంతాల సాధనకు, శ్రేయస్సుకు అంకితం చేసిన నేతకు ఆలస్యంగానైనా తగిన గుర్తింపు ఇవ్వాలనే కేంద్ర పెద్దల ఆలోచనే..బహుశా ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేయడానికి దోహదం చేసి ఉండవచ్చు. ఎన్నికల వేళ అద్వానీ అనుయాయుల్ని, అభిమానుల్ని తనవైపు తిప్పుకోవాలనే మోదీ రాజకీయమూ ఇందులో దాగి ఉండవచ్చు.ఇవన్నీ ఎలా ఉన్నా భారతరత్న అవార్డు రాజకీయ ప్రాధాన్యతలకు పరిమితం కావడమే కొంత విచారకరం. రాజకీయ నేతలకు ఈ అవార్డు ఇవ్వడం కొత్తకాదు. ప్రథమ ప్రధాని నెహ్రూ మొదలుకొని ఇందిరా, ఎంజీఆర్ వరకు ఎందరో రాజకీయ మహామహులు ఈ అవార్డు అందుకున్నవారిలో ఉన్నారు. కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ఎంఎస్ సుబ్బలక్ష్మి, లతామంగేష్కర్ తదితర ప్రముఖులు గతంలో ఎంపికయ్యారు. ఇటీవలి కాలంలో సామాజిక, కళా, సాంస్కృతిక రంగాలకు ప్రాధాన్యం తగ్గిపోవడం ఆలోచించదగిన అంశం.

# పదిహేనేండ్ల ప్రరవే ప్రయాణం

సామాజిక మథనం నుంచి పుట్టిన కళ సాహిత్యమని.. సాహిత్యం, కళలు సమాజానికి మార్గదర్శనం చేసే రెండు చేతులూ, కండ్లూ అని భావిస్తూ ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక (ప్రరవే) ప్రయాణం ప్రారంభమై అప్పుడే పదిహేనేండ్లు పూర్తయ్యాయి.సాహిత్య సృజన, రచన అంటే కేవలం వృత్తి, వ్యాపకం, గుర్తింపు, పేరుప్రఖ్యాతులు, కీర్తి కోసం ఎంచుకున్న మార్గమో, సాధనమో కాదని ప్రరవే నమ్ముతుంది. ఇటువంటి దృఢమైన అభిప్రాయంతో సాహిత్యకారులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు సంఘంలోని దౌర్జన్యాలు, అన్యాయాలు వెరసి అసమానతలపై కదం తొక్కే సైనికులైతే అది ప్రరవే సాహిత్య సాంస్కృతిక సామాజిక పథమే అవుతుంది.సమాజంలో విస్మృతికి గురవుతున్న గుర్తింపు లేని వర్గాలకు, దళిత, బహుజన సామాజికవర్గాల రచయితలకు దామాషా ప్రాతిపదికన స్థానాలు ఏర్పరిచి, వారిలోని రచనా స్ఫూర్తిని, నిర్ణయాత్మక స్థాయిని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రరవే ఏర్పడింది. ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా నిర్మితమైంది. అటువంటి సమ సాంప్రదాయాన్నే రాజీ లేకుండా పదిహేనేండ్లుగా కొనసాగిస్తూ వస్తున్నది. ఈ ప్రయాణంలో ప్రరవే అధ్యయనం, అవగాహన, ఆచరణ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఎంచుకొన్నవే. సామాజిక అంశాలపై ప్రరవే ఎన్నో సభలు, సమావేశాలను నిర్వహించింది.

సాహిత్య సృజన విమర్శన రంగాలను, అనువాద రంగంలో, పత్రికా రంగంలో స్త్రీల కృషిని మదింపు చేయటమే ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం. దీంతో పాటు అనుకున్న లక్ష్యాలకు అవరోధంగా ఉన్న సామాజిక సాంస్కృతిక సమస్యలపై చర్చించటం, వాటిని అధిగమించటానికి చేయాల్సిన కృషి గురించి నిర్ధారణకు రావటం ఈ సభలు, సమావేశాల సారం. సామాజిక మార్పు కోసం ప్రపంచమంతటా జరిగిన ఉద్యమాలపై అవగాహన, సమకాలీన భారతీయ సమాజంలో జరుగుతున్న ఉద్యమాలతో సంబంధం కలిగి ఉండటమే సాహిత్య రచనను బాధ్యతాయుతమైన ఆచరణగా మలుస్తుందని ప్రరవే నమ్ముతుంది. అందుకే, ఆ దిశగా దేశీయ ఉద్యమాలు సాహిత్యాన్ని ప్రతిఫలించిన తీరుపైనా, సాహిత్య కళా సృజనకు బోల్షెవిక్ విప్లవం మూల వనరుగా మారిన తీరుపైనా ప్రత్యేకంగా సదస్సులు నిర్వహించింది.యురేనియం, ఓపెన్ కాస్ట్ గనుల తవ్వకాలు, ప్రజావ్యతిరేక ప్రభుత్వాల అభివృద్ధి విధానాలు సృష్టించిన విధ్వంసం, విస్థాపనల గురించి అవగాహన కోసం ప్రరవే క్షేత్ర పర్యటనలు కూడా చేపట్టింది. కొత్త పౌరసత్వ చట్టం, కొత్త రైతు చట్టాలకు వ్యతిరేకంగా వెల్లువెత్తిన ప్రజా

# కృష్ణా జలాల హక్కులపై ఎడతెగని కుట్రలు

హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

**మలిదశ తెలంగాణ ఉద్యమానికి మూలాలు నీళ్లలోనే ఉన్నాయి. తలాపున గోదావరి పారుతున్నా మడి తడవని తండ్లాట, పక్కన కృష్ణమ్మ పరుగులు తీస్తున్నా పంటపొలాలు నెర్రెలు బారి బీళ్లుగా మారుతున్న దయనీయ పరిస్థితులను చూసి 'మా నీళ్లు మాకేనని' మర్లబడిన జనం ఉద్యమ రాగాన్ని ఎత్తుకొని తెలంగాణ రాష్ట్రం కోసం పోరుబాట పట్టారు.'గోదావరి, కృష్ణమ్మలు మన బీళ్లను తడపాలి- పచ్చని మాగాణంలో పసిడి సిరులు పండాలి, సుఖసంతోషాలతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి' అని ఆకాంక్షించారు. అందుకు రాష్ట్ర ఏర్పాటే పరిష్కారమనుకున్నారు. ప్రజల ఆకాంక్ష ఫలించి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం. కేసీఆర్ దార్శనిక నాయకత్వంలో జలకళ సాధించుకున్నాం. నీటి హక్కుల కోసం నిరంతరం జాగరూకతతో పోరాడుతున్నాం. కానీ ఇప్పుడు ప్రభుత్వం మార్పుతో అంతా తారుమారు అవుతున్నది.గడిచిన తొమ్మిదిన్నరేండ్లు సస్యశ్యామల తెలంగాణ కోసం ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో భగీరథ ప్రయత్నం జరిగింది. తెలంగాణలోని సాగునీటి రంగంతో పాటు సకల రంగాలపై పట్టున్న కేసీఆర్.. జల జగడాలను తనదైన పద్ధతిలో పరిష్కరించారు. లక్షలాది ఎకరాలకు అదనంగా సాగునీటి వసతిని పెంచి పల్లెపల్లెనా ధాన్యరాశులను సృష్టించారు. 'కోటి ఎకరాల మాగాణం నా స్వప్నం' అని ప్రకటించి సాగునీటి ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ చేసి, పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసి లక్ష్య సాధన దిశగా ముందుకుసాగారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ పాలకుల ఎడతెగని కుట్రలను ఛేదిస్తూ, మరోపక్కన రాష్ట్రాల హక్కులను తమ గుప్పిట్లో పెట్టుకోవాలనే దుర్బుద్ధితో రాజ్యాంగ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ కుట్రలను ఎదుర్కొంటూ రాజీలేని పోరాటం చేశారు కేసీఆర్.**



అబద్ధాలు, అసత్యాలను సోషల్‌మీడియాలో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఈ ప్రాంత అవసరాల పట్ల అవగాహన గానీ, ప్రజల పట్ల ప్రేమ గానీ ఉన్నట్టు కనిపించటం లేదు. మరోసారి కృష్ణా జలాల పరిరక్షణకు కేసీఆర్ నాయకత్వంలోనే ఉద్యమానికి సన్నద్ధం కావాలి.ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట కేఆర్ఎంబీ (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు). ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలోని 9వ విభాగంలో ఇరు రాష్ట్రాల మధ్య జలవనరుల నిర్వహణ, అభివృద్ధికి సంబంధించిన అంశాలను పొందుపరిచారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246, ఏడో షెడ్యూల్‌లోని రెండో (రాష్ట్రాల) జాబితాలో ఉన్న 17వ అంశం ప్రకారం నదీ జలాలపై పూర్తి హక్కులు రాష్ట్రాలకే ఉంటాయి. కానీ, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అంతర్రాష్ట్ర నదుల నిర్వహణకు సంబంధించి పార్లమెంట్‌లో చట్టం చేసే అధికారం, తద్వారా రాష్ట్రాల హక్కులను నియంత్రించే అవకాశం కేంద్రానికి ఉన్నట్టు.. మొదటి (కేంద్రం) జాబితాలోని 56వ అంశంగా ఏడో షెడ్యూల్‌లో ప్రస్తావించారు రాజ్యాంగ నిర్మాతలు. దీన్ని ఆధారంగా చేసుకొని 1956లో 'ది ఇంటర్ స్టేట్ రివర్ వాటర్ డిస్ప్యూట్ యాక్ట్'ను రూపొందించారు.కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి పరీవాహక రాష్ట్రాల అభ్యర్థనపై 1969లో అప్పటి కేంద్ర ప్రభుత్వం 'బచావత్ ట్రిబ్యునల్'ను ఏర్పాటు చేసింది. 1973లో ఈ ట్రిబ్యునల్ నివేదిక ఇచ్చింది. ఒకపక్కన కృష్ణా పరీవాహక రాష్ట్రాల జలవివాదాలు కొనసాగుతుండటం, మరోపక్కన కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కేసీఆర్ జలసాధన ఉద్యమాన్ని నిర్వహించడం, రాయలసీమలో అనేక ప్రాజెక్టులు నిర్మిస్తూ కృష్ణా నదినే మళ్లించే ప్రయత్నాలు చేయడం, తదితర ఒత్తిళ్ల ఫలితంగా 2004లో వాజపేయి ప్రభుత్వం బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది.ఈ ట్రిబ్యునల్ 2010 డిసెంబర్ 30న తన తీర్పు కాపీని ప్రభుత్వానికి అందజేయగా, ఉమ్మడి ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. తదనంతరం కృష్ణా జలాల పునఃపంపిణీపై తెలంగాణ ప్రభుత్వం పట్టుబట్టడంతో ట్రిబ్యునల్ కాలపరిమితిని కేంద్రం పలుమార్లు పొడిగించింది. అంతర్రాష్ట్ర జల వివాదాల చట్టం సెక్షన్-3 కింద ఉమ్మడి ఏపీకి కేటాయించిన కృష్ణా జలాలను పరీవాహక ప్రాంత నిష్పత్తి (68:32) ప్రకారం పునఃపంపిణీ చేయడానికి కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని కేసీఆర్ 2014 నుంచి డిమాండ్ చేస్తూ వచ్చారు. సుప్రీంకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయిందిరాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించడంతో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో జలశక్తి శాఖ మంత్రి షెకావత్‌ను కేసీఆర్ నిలదీశారు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ఉపసంహరించుకుంటే, ఈ విషయమై కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని షెకావత్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కానీ, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదాలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి మోదీ ప్రభుత్వానికి లేదు. అందుకే కాలయాపన చేసిచేసి గత ఎన్నికలకు కొద్దిరోజుల ముందు అక్టోబర్ 6న బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీ కోసం తెలంగాణ చేసుకున్న అభ్యర్థనను నివేదించింది.ఈ ట్రిబ్యునల్ తీర్పు కోసం ఇంకా ఎన్నేండ్లు వేచిచూడాలో తెలియదు. ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా కృష్ణా జలాల దోపిడీకి ఆంధ్రా పాలకులు దొడ్డిదారులు వెదుకుతూ కుట్రలను కొనసాగిస్తూనే ఉంటారు. కాంగ్రెస్, బీజేపీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆంధ్రా కుట్రలకు మద్దతిస్తూనే ఉంటాయి. స్వరాష్ట్రం కోసం రాజీలేని పోరాటం చేసిన బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం గట్టిగా నిలబడతారు.కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ ద్వారా తెలంగాణ నీటి హక్కులను పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని గత పదేండ్లుగా విఫలయత్నం చేస్తూ వస్తున్నది. రాష్ట్రాల నీటి హక్కులను తమ ఆధీనంలో పెట్టుకుంటే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను శాసించవచ్చని మోదీ-షా ద్వయం భావిస్తున్నది.ఏపీ పునర్విభజన చట్టాన్ని 2014లో రూపొందించి, ఆమోదించింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే (యూపీఏ-2). ఈ చట్టంలో నదీ జలాల నిర్వహణకు సంబంధించి రాష్ట్రాల హక్కులను లాక్కునేలా కేంద్రప్రభుత్వానికి అధికారం కట్టబెట్టింది కూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే. ఈ చట్టంలో పేర్కొన్న కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీలను పూర్తిగా కేంద్ర జలసంఘం అధికారులతో నింపారు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల సంఖ్య, వారి పాత్రను నామమాత్రం చేశారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా 2021 జూలై 15న రెండు తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంత ప్రాజెక్టులన్నింటినీ బోర్డుల నియంత్రణ కిందికి తెస్తూ రెండు వేర్వేరు గెజిట్‌లను జారీ చేసింది. ఈ విధంగా గెజిట్ జారీ చేయడానికి అవకాశం ఇచ్చింది ఏపీ పునర్విభజన చట్టమే.ఇక రెండు తెలుగు రాష్ట్రాలు నీటి పారుదల శాఖ సిబ్బందిని, వర్క్‌షాప్స్‌ను, వాహనాలను, నిధులను బోర్డులకు అప్పగించి చోద్యం చూస్తూ కూర్చోవాలి. ఏ ఒక్క ప్రాజెక్టునూ బోర్డులకు అప్పగించేది లేదని, గతంలో కేసీఆర్ తేల్చిచెప్పారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం రెండు నెలలైనా గడవకముందే ఈ రెండు ప్రాజెక్టులను, అన్ని ఔట్‌లెట్లను కేఆర్ఎంబీకి అప్పగిస్తున్నట్టు కేంద్ర జల్‌శక్తి శాఖ మినిట్స్ ద్వారా స్పష్టమైంది.కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేలకుండా శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను, అన్ని ఔట్‌లెట్లను, కాల్వలను కేఆర్ఎంబీకి అప్పగిస్తే నికర జలాలపై ఆధారపడిన నాగార్జునసాగర్ ఎడమకాల్వకు మాత్రమే సాగర్ నిండిన సందర్భంగా నీటిని విడుదల చేస్తారు. వరద జలాలపై ఆధారపడి నిర్మించిన శ్రీశైలం ఎడమ కాల్వ (ఏఎంఆర్ ప్రాజెక్టు), కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు, డిండి-విద్యాసాగర్‌రావు తదితర ప్రాజెక్టులకు బోర్డు సాగు నీరు ఇవ్వదు.శ్రీశైలం, నాగార్జునసాగర్ జల విద్యుత్తు ప్రాజెక్టులకు అవసరమైన నీటిని విడుదల చేయదు. టెయిల్‌పాండ్ వద్ద రివర్స్ పంపింగ్ జరగదు. గత తొమ్మిదిన్నరేండ్లుగా కేఆర్ఎంబీ పనితీరును గమనించే వారికి బోర్డు ఆంధ్రాకు అనుకూలంగా, తెలంగాణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని స్పష్టమవుతుంది. ఆంధ్రాలో చంద్రబాబు లేదా వైఎస్ జగన్‌లలో ఎవరు అధికారంలో ఉన్నా మోదీ చెప్పుచేతల్లో ఉండటమే దీనికి ప్రధాన కారణం.2015లో తప్పనిసరి పరిస్థితుల్లో కేవలం ఒక ఏడాది కోసమే 34:66 నిష్పత్తిలో కృష్ణా జలాల వినియోగానికి తెలంగాణ అంగీకరించినట్టు స్పష్టంగా రాసుకున్నారు. కృష్ణా జలాల్లో వాటా తేలేదాకా 50:50 నిష్పత్తిలో పంచాలని ఎంత మొత్తుకున్నా, వాకౌట్ చేసినా బోర్డు అంగీకరించలేదు. ఏటా పోతిరెడ్డిపాడు నుంచి వందలాది టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్నా బేసిన్‌కు, అక్రమ ప్రాజెక్టులకు మళ్లిస్తున్నా కేఆర్ఎంబీ ప్రేక్షకపాత్ర వహిస్తున్నది. రాయలసీమ ఎత్తిపోతల అక్రమ ప్రాజెక్టుకు తొలి తట్ట మట్టి ఎత్తిన నాటినుంచి నేటిదాకా కేఆర్ఎంబీ ఆంధ్రప్రదేశ్‌ను అడ్డుకోలేదు.అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ ఫిర్యాదు చేసినా కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకోలేదు. కేఆర్ఎంబీకి ఎన్జీటీ ఇచ్చిన ఆదేశాలను సైతం బోర్డు పట్టించుకోలేదు. తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో రాయలసీమ ఎత్తిపోతల పనులు తిరిగి ప్రారంభించి, కొనసాగిస్తున్నా కేఆర్ఎంబీ వాటిని ఆపలేదు. ఇదీ కేఆర్ఎంబీ నిర్వాకం!కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీలో ఇద్దరు ఒక్కటైతే తెలంగాణ ప్రతినిధి పరిస్థితి అరణ్యరోదనే అవుతుంది. తాగునీటికి, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అత్యవసర పరిస్థితుల్లో కేఆర్ఎంబీకి విన్నవించి, బోర్డు మీటింగ్ పెట్టి మెజారిటీ నిర్ణయంతో నీళ్లు విడుదల చేయించుకోవడం సాధ్యమయ్యే పనేనా? శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా ఆంధ్రప్రదేశ్ చేతుల్లో ఉన్నది. నాగార్జునసాగర్ డ్యాం మాత్రం కేంద్ర రిజర్వ్ బలగాల స్వాధీనంలోకి రావడం వెనుక మోదీ-జగన్‌ల కుట్ర లేదా? ఈ పరిస్థితుల్లో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కేఆర్ఎంబీకి శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను అప్పగించడం వెనుక ఎలాంటి కుట్రలు దాగి ఉన్నాయో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి.

# ఒంటరితనమూ ఓ మహమ్మారే!


హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

స్వీడన్‌లోని ఓ నగరం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నగరంలోని 80 వేల మంది ఒకరినొకరు 'హలో' అని పలకరించుకునేలా క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. ఫోన్‌లో అనుకునేరు.. ప్రత్యక్షంగానే పలకరించుకోవాలి. ఒంటరితనంతో బాధపడుతున్నవారికి సాంత్వన చేకూర్చడం దీని ప్రధాన ఉద్దేశం.ఒంటరితనం కూడా ఓ మహమ్మారిగా మారిపోయింది. ఎంతలా అంటే దాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌వో) గుర్తించేంతగా. ఒంటరితనం ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా పరిణమించిందని ఇటీవల డబ్ల్యుహెచ్‌వో ప్రకటించింది. దీని వల్ల మరణం సంభవించే ప్రభావం రోజుకు 15 సిగరెట్లు తాగడంతో సమానమంటేనే అర్థం చేసుకోవచ్చు.. ఒంటరితనం ఎంత ప్రమాదకరమో.ఆ విషయాన్ని గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒంటరితనంపై అంతర్జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అమెరికా సర్జన్ జనరల్ డా.వివేక్ మూర్తి నేతృత్వంలోని ఈ కమిషన్‌లో ఆఫ్రికా యూ నియన్ యూత్ రాయబారి చిడో ఎంబాపె, వివిధ దే శాల మంత్రులు, అడ్వకేట్లు ప్రతినిధులుగా ఉన్నారు. ఈ కమిషన్ మూడేండ్ల పాటు కొనసాగుతుంది.



కొవిడ్ సమయంలో, ఆ తర్వాత సమాజానికి దూరంగా బతుకుతున్నవారి సంఖ్య ఎక్కువైంది. వీరంతా క్రమంగా ఒంటరితనానికి లోనవుతున్నారు. కాలంతో పాటు పరుగులు పెడుతున్న ఈ లోకంలో వృద్ధులు ఎప్పటి నుంచో ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. కొవిడ్ మహమ్మారి తర్వాత సమస్య తీవ్రత ఎక్కువైందని చెప్పవచ్చు. అయితే ఈ సమస్య బారినపడ్డ పెద్దవారిలో డెమెన్షియా వచ్చే ముప్పు 50 శాతం పెరిగే అవకాశం ఉండటం ఆందోళనకరం. అదే విధంగా స్ట్రోక్ వచ్చే ముప్పు 30 శాతం పెరుగుతుంది.వృద్ధులు, పెద్దవారితో పాటు యుక్త వయస్కులు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 5-15 శాతం యువత ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు. యువతలో ఈ సమస్య ఉత్పన్నమవడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. పాఠశాల, యూనివర్సిటీ స్థాయి నుంచే వారిలో ఈ సమస్య ఆరంభమవుతున్నది. డ్రాప్ అవుట్, ఆర్థిక సమస్యలు, సామాజిక నేపథ్యం, ఉపా ధి దొరకకపోవడం, ఉపాధిని కోల్పోవడం, చేస్తున్న పని నచ్చకపోవడం, ఉద్యోగ జీవితంలో రాణించలేకపోవడం యువత ఒంటరితనానికి గురికావడానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఆఫ్రికాలో అత్యధికంగా 12.7 శాతం, ఐరోపాలో 5.3 శాతం యువత ఒంటరితనానికి ప్రభావితం అవుతున్నారు.ఒంటరితనం.. చెప్పుకోవడానికి చిన్న మాటే. కానీ అది ఎంత భయంకరంగా ఉంటుందో అనుభవించిన వారికే తెలుస్తుంది. స్వానుభవంలోకి రానంత వరకు మనకూ దాని గురించి తెలియదు.. దాన్ని అనుభవిస్తున్నవారిని పట్టించుకోం. ఉరుకులు, పరుగుల ఈ జీవితంలో కాలంతో పాటు పరుగులు తీసే నగరవాసులకు కనీసం వారి పక్కింట్లో ఎవరూ ఉంటున్నారో పట్టించుకునే తీరిక ఉండదు. మంచిచెడు తెలుసుకునే సమయమూ ఉండదు. మనకెందుకులే అనే ధోరణి కూడా దీనికి ఓ కారణం. అందుకే నగరాల్లోనే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది.అయితే నగరాలతో పోలిస్తే పల్లెటూర్లలో పరిస్థితులు కాస్త భిన్నంగా ఉంటాయి. పల్లెల్లో అందరూ ఒకరికొకరు తెలిసే ఉంటారు. నిత్యం ఒకరినొకరు పలకరించుకుంటూ ఉంటారు. సాధకబాధకాలు పంచుకుంటారు. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుంటారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రచ్చబండ దగ్గర ముచ్చట్లు, ఇండ్ల ముందర ఉండే అరుగుల మీద కబుర్లు వారి మధ్య ప్రేమ, ఆప్యాయతలకు ఓ కారణం. ఇవేవీ మనకు నగరాల్లో కనిపించవు.స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తర్వాత మనుషుల మధ్య దూరం మరింత పెరిగింది. కుటుంబ సభ్యుల మధ్య అంతరం అంతకంతకూ పెరుగుతూ వస్తున్నది. ఒకే ఇంట్లో ఉండేవారు సైతం ఎప్పుడో గానీ పలకరించుకోవడం లేదు. తల్లిదండ్రులు ఫోన్లలో మునిగిపోవడం వల్ల పిల్లలు చిన్నప్పటి నుంచే తాము ఒంటరివారమనే భావనలో కూరుకుపోతున్నారు. మరికొంతమంది తల్లిదండ్రులు ఫోన్లను చేతిలో పెట్టి పిల్లల్ని చేతులారా ఒంటరితనానికి గురి చేస్తున్నారు. మరోవైపు పెద్దలు అందరూ ఉన్నా అనాథలుగా మారిపోతున్నారు. మనసులోని భావాలు చెప్పుకొనేందుకు ఎవరూ లేరనే భావన వారిని మరింత కుంగదీస్తున్నది. ఒంటరితనానికి లోనై కొంతమంది తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటుంటే.. మరికొంతమంది బలవన్మరణానికి పాల్పడుతున్నారు.స్వీడన్‌లో చెప్పుకొంటున్నట్టే మనమూ ఒకరికొకరం హలో అని పలకరించుకునే పరిస్థితి రాకముందే మేల్కొవాలి. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉన్నది. లేకపోతే చాప కింద నీరులా ఇది మానవాళిని కబళించేస్తుంది. ప్రతి దానికి ప్రభుత్వాలను నిందించే మనం ఈ సమస్యపై మాత్రం మనల్ని మనం నిందించుకోవాల్సిన అవసరం ఉన్నది. లేకపోతే జపాన్‌లో తెచ్చినట్టే మన దగ్గర కూడా ఒంటరితనంపై ఓ మంత్రిత్వ శాఖను తేవాల్సిన దుస్థితి వస్తుంది.

# ప్రాజెక్టులు కేంద్రార్పణం?



హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

కృష్ణానది ప్రాజెక్టుల నిర్వహణ క్రమంగా గందరగోళంలో పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా తనకే అప్పగించాలని కేంద్రం పట్టుదలగా ఉన్నది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ తనవైన కారణాలతో పూర్తి అంగీకారం తెలిపింది. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఊగిసలాట ధోరణిలో పోతున్నది. కేంద్రం ఒత్తిడిని కేసీఆర్ ప్రభుత్వం మొదటి నుంచీ తీవ్రంగా ప్రతిఘటించడం తెలిసిందే.ఈనెల 17న కేంద్ర జల్ శక్తి శాఖ ఇరురాష్ట్రాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు, వాటికి సంబంధించిన మొత్తం 15 ఔట్‌లెట్లు కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించాలని ఆదేశించింది. ముందుగా యావత్తు నిర్వహణను బోర్డుకు అప్పగించాలని, ఏవైనా అభ్యంతరాలుంటే తర్వాత పరిష్కరిస్తామని చెప్పింది. అందుకు ఏపీ సర్కారుతో పాటుగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకొన్నట్టు మినిట్స్‌ను జల్ శక్తి శాఖ విడుదల చేసింది.కేంద్రం తాఖీదుకు రాష్ట్రప్రభుత్వం తలవంచిందనే వార్తలపై రాష్ట్రంలో సహజంగానే ఆందోళన వ్యక్తమైంది. తెలంగాణవాదులు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించారు. అయితే కొత్త ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్నట్టుగా ఉండటం తెలిసిందే. తాజాగా ప్రాజెక్టుల అప్పగింతపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ధోరణి అదేతీరుగా ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం ఖండించింది.

మినిట్స్‌లో సమాచారం సరిగ్గా ఇవ్వలేదని అంటున్నది. ఈ అంశంపై తీసుకోవాల్సిన నిర్ణయంపై తర్జనభర్జనలు చేస్తున్నదని, త్వరలో లేఖ రాయనున్నదని తెలియవస్తున్నది. అయితే వీటన్నిటితో ప్రమేయం లేకుండా ప్రాజెక్టుల స్వాధీనానికి కేఆర్ఎంబీ సమాయత్తమవుతున్నట్టు వార్తలు వెలువడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఈ ప్రక్రియ పూర్తయితే రాష్ట్రం ఆగమైపోతుంది. సాగునీరు, తాగునీరు అవసరాలకు కేఆర్ఎంబీ నిర్ణయాలపైనా, కేంద్రం దయాదాక్షిణ్యాలపైనా ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుంది.విద్యుత్తు ఉత్పత్తిపై అజమాయిషీ కూడా మన చేజారిపోతుంది. ట్రిబ్యునల్ అవార్డును పట్టించుకోకుండా ఏడేండ్ల వినియోగాన్ని బట్టి రూపొందించిన రూల్ కర్వ్ ఇప్పుడు కేంద్రం పెత్తనం కింద అమలులోకి వస్తే రాష్ట్ర నీటిహక్కులకు తీవ్ర విఘాతం ఏర్పడుతుంది. పైగా ఏపీ అక్రమ నీటి తరలింపును అడ్డుకునే మార్గం మనచేతుల్లో ఉండదు. గత నవంబర్‌లో రాష్ట్రంలో ఎన్నికల సందడి నడుమ సడేమియా అన్నట్టుగా సాగర్ ప్రాజెక్టు ఆక్రమణకు ఏపీ తెగించిన సంగతి గుర్తుంచుకోవాలి.కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడం అంటే మన హక్కులను చేజేతులా కోల్పోవడమేననేది కేసీఆర్ ప్రభుత్వ వాదనగా ఉండింది. ఆ దృష్టితోనే ప్రాజెక్టుల నిర్వహణకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) రూపొందించిన రూల్ కర్వ్, ఆపరేషన్ ప్రొటోకాల్‌పై రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఆర్ఎంసీ) సిఫార్సులను తీవ్రంగా వ్యతిరేకించింది. కృష్ణాజలాల్లో మన వాటాకు, కొత్త ప్రాజెక్టులకు సమస్యలు ఎదురవుతాయనేది బీఆర్ఎస్ వాదన. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే అవగాహన లేకుండా, ఓ వ్యూహాన్ని రూపొందించుకోకుండా ప్రాజెక్టులు కేంద్రం చేతుల్లోకి వెళ్లేలా వ్యవహరించడం రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరమని చెప్పకతప్పదు. ప్రభుత్వం ఇప్పటికైనా తన విధానాలను తగినవిధంగా సమీక్షించుకుని, సవరించుకొని అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.


# ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు..

## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు(హారిజాంటల్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నియామకాల్లో మహిళలకు ప్రత్యేకంగా రోస్టర్ పాయింట్‌ను మార్కు చేయకుండా ఓపెన్, రిజర్వుడు కేటగిరీల్లో 100లో 33 శాతం(1/3) రిజర్వేషన్లు అమలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వర్సెస్ రాజేష్ కుమార్ దరియా కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం.. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్‌కు సంబంధించిన నియామక ప్రక్రియలో ఈ మేరకు అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసు నిబంధనలు -1996 ప్రకారం మహిళలకు ఓపెన్, రిజర్వుడు కేటగిరిల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న నిబంధన ఉంది.గ్రూప 1 ఉద్యోగ ప్రకటనలో రోస్టర్ పాయింట్ 1 నుంచి తీసుకోవడంతో మహిళలకు ఎక్కువ పోస్టులు రిజర్వు అయ్యాయి. దీన్ని సవాల్ చేస్తూ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వర్సెస్ రాజేష్ కుమార్ దరియా కేసులో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో టీఎస్‌పీఎస్సీ నియామకాల్లో సమాంతర రిజర్వేషన్లు అమలుచేయాలని 2022 డిసెంబర్ 2న మెమో జారీ చేసింది. ప్రస్తుతం.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి టీఎస్‌పీఎస్సీతోపాటు ఇతర విభాగాధిపతులు అందరూ మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్నది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## ఇండియన్‌గా నేర్చుకోవాల్సింది అదే

ప్రజలు కుల, మత భేదాభిప్రాయం లేకుండా ఆనందంగా జీవిస్తున్న భారతదేశంలో కొందరు స్వార్థ రాజకీయాల కోసం మనలో మనకు గొడవలు పెట్టారు. ఇలాంటి చెడు పరిణామాల నుంచి ప్రజలను కాపాడిన వారెందరో ఉన్నారు. అలాంటి మహానుభావుల్లో ఒకడు మొయిద్దీన్ భాయ్. ఈ మొయిద్దీన్ భాయ్ పాత్రలో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన చిత్రం 'లాల్ సలామ్'. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించారు. ఐశ్వర్య రజనీకాంత్ దర్శకురాలు. ఈ నెల 9న తెలుగులో శ్రీలక్ష్మీ మూవీస్ విడుదల చేస్తున్నది. ట్రైలర్‌ను చిత్ర యూనిట్ బుధవారం రిలీజ్ చేసింది. 'మతాన్ని నమ్మితే మనసులో ఉంచుకో.. మానవత్వాన్ని అందరితో పంచుకో.. ఇండియన్‌గా నేర్చుకోవాల్సింది అదే'.. అంటూ రజనీకాంత్ చెప్పే డైలాగ్ అద్భుతంగా ఉంది. విష్ణు విశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్,




## రాజమౌళిని షేక్‌స్పియర్‌తో పోల్చిన కామెరూన్

"ఆర్ఆర్ఆర్'తో రాజమౌళి అద్భుతం చేశారు. ఆయన్ను కలవడం ఎప్పటికీ మర్చిపోలేను. ప్రపంచ వేదికపై ఇండియన్ సినిమాను చూడటం ఆనందంగా అనిపించింది' అని చెప్పారు హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్. 51వ వార్షిక శాటర్న్ అవార్డుల ఫంక్షన్ ఇటీవల అమెరికాలో నిర్వహించగా, జేమ్స్ కామెరూన్ హాజరయ్యారు. గత ఏడాది రాజమౌళితో గడిపిన క్షణాలను ఆయన ఈ వేదికపై గుర్తు చేసుకుంటూ రాజమౌళిని మరోమారు పొగడ్తల్లో ముంచెత్తారు. ఆ వీడియో నెట్టింట సందడి చేస్తున్నది. గతంలో జేమ్స్ కామెరూన్ 'ఆర్ఆర్ఆర్'ను మొదటిసారి వీక్షించి ఆశ్చర్యపోయా. గ్రాఫిక్స్‌తోపాటు అన్ని పాత్రలనూ చాలా బాగా చూపించారు. స్టోరీ చెప్పడంలో షేక్‌స్పియర్‌ను తలపించారు' అని రాజమౌళిని ప్రశంసించారు. అప్పుడు కామెరూన్‌ను కలిసిన రాజమౌళి 'ఆయన నాతో 10 నిమిషాలు మాట్లాడారంటే నమ్మలేకపోతున్నా. నా డైరెక్షన్‌లో వచ్చిన సినిమాను ఆయన విశ్లేషించి చెప్పడాన్ని జీవితంలో మర్చిపోలేను' అంటూ ఓ పోస్ట్ చేశారు. మహేశ్‌బాబుతో చేస్తున్న సినిమా పనుల్లో రాజమౌళి ప్రస్తుతం బిజీగా ఉన్నారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది. సంగీత చర్చలు జరుగుతున్నాయి.

## వచ్చాడంటే మోతరా.. విధ్వంసాల జాతర..

రవితేజ కథానాయకునిగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఈగల్'. టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం రేపు విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌లో రవితేజ టెర్రిఫిక్ డైలాగులు, దేవ్‌జాంద్ అద్భుతమైన నేపథ్య సంగీతం సినిమాపై అంచనాలు రెట్టింపు చేసేలా ఉన్నాయని, దానికి తగ్గట్టే సినిమా కూడా ఉంటుందని, ప్రొడక్షన్ డిజైన్ చాలా లావిష్‌గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. 'వచ్చాడంటే మోతర.. విధ్వంసాల జాతర' అనే లైన్స్ రవితేజ పాత్ర నైజాన్ని చెప్పకనే చెబుతున్నాయని, ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ట్కస్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైన్మెంట్‌ని చూడబోతున్నారని నమ్మకంగా చెప్పగలమని చిత్రం బృందం తెలిపింది. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నవదీప్, అవసరాల శ్రీనివాస్, మధుబాల, ప్రణీత పట్నాయక్ ఇతర పాత్రధారులు. కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతను నిర్వర్తిస్తూనే, మణిబాబు కరణంతో కలిసి రచన అందించడంతోపాటు, కమిల్ ప్లాకి, కర్మ్ చావ్లాలతో కలిసి సినిమాటోగ్రఫీ కూడా అందించారు.



## తప్పును నిలదీసే ధీశాలిగా..

తాను హిల్ స్టేషన్ (కూర్గ్) నుంచి వచ్చాను. జీవితంలో ప్రకృతి ఒక భాగం. నిజ జీవితంలో మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులను ఆరాధిస్తాం. 'ఊరు పేరు భైరవ కోన' సినిమాలో తాను నటించిన పాత్ర నేను రిలేట్ చేసుకునేలా ఉందనే ఓకే చెప్పా' అని చెప్పుకొచ్చింది వర్ష బొల్లమ్మ. తాను హిల్ స్టేషన్ (కూర్గ్) నుంచి వచ్చాను. జీవితంలో ప్రకృతి ఒక భాగం. నిజ జీవితంలో మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులను ఆరాధిస్తాం. 'ఊరు పేరు భైరవ కోన' సినిమాలో తాను నటించిన పాత్ర నేను రిలేట్ చేసుకునేలా ఉందనే ఓకే చెప్పా' అని చెప్పుకొచ్చింది వర్ష బొల్లమ్మ. హీరో సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ 'ఊరు పేరు భైరవకోన'. వీఐ ఆనంద్ దర్శకత్వం వహించారు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలు. రాజేశ్ దండా నిర్మాత. ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు రానున్నదీ సినిమా.





## ఉప్పొంగే పరువాలతో అలజడి సృష్టిస్తున్న దిశా పటాని

# విద్యుత్ మీటర్ రీడింగ్ వర్కర్స్ కు 30పని దినాలు కల్పించాలని ఆందోళన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్ మీటర్ రీడింగ్ తీసే మీటర్ రీడర్స్ కు 30 పని దినాలు కల్పించాలని గురువారం స్థానిక టీఎస్పీడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వరలుకు వినతిపత్రం సమర్పించారు. గత 20 సంవత్సరాలనుండి పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులు బంటు పాపయ్య, ఎస్కే మునీర్, కుశలయ, మన్సూర్ అలీ, పి రాము, జగదీష్, శ్రావణ్, సైదా, మేశ్య, కాశీనాదం, సయ్యద్ బాబా, మస్తాన్ లు వినతి పత్రంలో కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేల మంది కార్మికులకు ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కలిగి ఉన్నామని నిత్యం కష్టాలు భరిస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేక అత్యంత దుర్భర జీవితం గడుపుతున్నామన్నారు. విద్యుత్ శాఖ యాజమాన్యం రీడింగ్ కార్మికులైన మమ్మల్ని గుర్తించడం లేదని, ఇలాంటి సమయంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న కార్మికులందరికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, స్ట్రక్చర్ కోడ్, ఫోన్ నెంబర్, ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తు నెంబర్ తో లింక్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ స్వలాభం కొరకు ప్రస్తుతం మీటర్కు రూ.2:50 పైసలు చొప్పున పని చేయించుకుంటున్నారని పీస్ రేటు విధానం రద్దుచేసి 30 రోజుల పని దినం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం ఇవ్వాలని వారు కోరారు.

# కాంగ్రెస్ గ్రామ గ్రామాన నూతన కమిటీల ఏర్పాటు




**చేర్యాల,ఫిబ్రవరి 8 అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు, గురువారం చేర్యాల మండలంలోని పాతదమ్మాట,దానంపల్లి, మరియు పెద్ద రాజుపేట తదితర గ్రామాల్లో స్థానిక మండల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కొమ్మురవి,మంజ మల్లేశం,రంగు శంకర్ గౌడ్, తాళ్లపల్లి వెంకటేష్, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, మరియు యూత్ కాంగ్రెస్ మండల నాయకులు భూమని బాలరాజు, అందేనాని బాబు, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీలో జరిగే షూటింగ్ బాల్ వరల్డ్ కప్ మహేంద్రగిరి ఎంపిక...నిరుపేద క్రీడాకారుడికి చేయూత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

డిల్లీ లో జరగనున్న షూటింగ్ బాల్ వరల్డ్ కప్ జట్టుకు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం రామ్ నగర్ కు చెందిన గోళ్ళ మహేంద్రగిరి ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన క్రీడాకారుడికి సుమారుగా రూ 70,000 రూపాయలు వరకు ఖర్చు అవుతుందని ఆ విషయాన్ని మిర్యాలగూడ పట్టణం 14వ వార్డు కౌన్సిలర్ గంధం రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన రామకృష్ణ మిత్రబృందంతో కలిసి రూ 39,000 క్రీడాకారుడు మహేంద్రగిరికి చేయూతనందించారు. మేకల శ్రీనివాస్ రూ. 5000, గంధం రామకృష్ణ రూ.5000, కేశవ్ బోయిన నరేష్ రూ. 5000, షేక్ అబ్దుల్లా రూ. 5000, రాజేంద్ర కిరణం రూ. 5000, చీదల్ల శ్రీనివాస్ రూ. 2500, గిల్లేపల్లి శ్రీనివాస్ రూ 2500, షేక్ అసరుద్దీన్ రూ 1000, కోదాటి అనిల్, సురేష్ రూ 1000, నర్సింగ్ బిక్షం రూ1,000, రవి రూ.1,000లను తమ వంతు చేయూతనందించి క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారం అందిస్తామని ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.



# నాడు రాష్ట్రం కోసం...నేడు రాష్ట్ర హక్కుల కోసం కేసీఆర్









## చలో నల్లగొండకు మిర్యాలగూడ నుండి 15 వేల మంది

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, సమన్వయకర్త ఆదర్శరెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కృష్ణానది జలాలు, కేఆర్ఎంబీ పై వాస్తవాలు ప్రజలకు వివరించడమే లక్ష్యంగా కృష్ణా జలాలు, తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధనే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం కేసీఆర్ ఈనెల 13న నల్గొండలో నిర్వహించే భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, బిఆర్ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ



సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి లు పిలుపునిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని వైదేహి టౌన్‌షిప్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలోభాస్కర్ రావు మాట్లాడుతూ కృష్ణా నదిపై శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ, ప్రాజెక్టులను అప్పగించడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి, తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు కెసిఆర్ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, నియోజకవర్గం వ్యాప్తంగా 15 వేల మందికి పైగా తరలి వెళ్ళాలని కోరారు. అనంతరం చలో నల్లగొండ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో మాజీ శాసన సభ్యులు తిప్పన విజయసింహా రెడ్డి, జిల్లా మాజీ రైతు



బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి అమరావతి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టి బాబునాయక్, పాక్స్ చైర్మన్ వె.రామకృష్ణ, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు గడగొజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మాజీ ఎంపిపి ఒగ్గు జానయ్య, బి.వెంకటరమణ చౌదరి, చౌగాని బిక్షంగౌడ్, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరువ కావాలి

## అన్యాయానికి అక్రమాలకు తావు లేకుండా పాలన సాగాలి

## పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరుకోవాలని నియోజకవర్గ ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే మా ఆశయమని అన్యాలకు అక్రమాలకు తావు లేకుండా పాలన కొనసాగించి ప్రజలందరికీ మేలు చేయాలన్నదే మా సంకల్పమని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను పార్టీ కార్యకర్తల నుండి అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తప్పు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చామని, తప్పు చేసిన వారు సొంత పార్టీ వారైనా శిక్ష తప్పదని నియోజకవర్గంలో యశస్విని రెడ్డి గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదని ఎవరికి ఏ అవసరం వచ్చినా మా ఇంటి తలుపులు ఎప్పుడు తెచ్చుకొని ఉంటాయి నేరుగా మా వద్దకు వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చని ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు ఝాన్సీ రెడ్డిని సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మునిత సోషల్ మీడియా మండలం ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్ వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రెండు లక్షల కుటుంబాలకు అక్షింతలు అందాయి...

**విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలో గురువారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం స్థానిక గీతాశ్రమంలో మంచాల రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంత ఉపాధ్యక్షులు నరసింహామూర్తి హాజరై మాట్లాడుతూ హిందూ సంఘటన శక్తితోనే రామాలయం సాధ్యమైంది జిల్లాలో 2 లక్షల కుటుంబాల కొరకు అక్షంతల కార్యక్రమాలు వితరణ జరిగిందని ప్రతి హిందువు ఇంటికి అక్షంతలు చేరాయని అన్నారు, ప్రాణ ప్రతిష్ట అక్షంతలనుఇంటింటికి చేర్చిన జనగామ జిల్లాలో290 జట్లు సుమారు 8000 మంది కార్యకర్తలు పనిచేశారని అన్నారు ,ప్రాంత సహ కార్యదర్శి తోట భాను,.విభాగ్ కార్యదర్శి చంద్రర్ బాబు జిల్లా కోశాధికారి రంగ నరసింహ రావు, సదానంద చారి,గొనెల రమేష్,గణేష్,రవి,సత్యం,అనిల్, వేణు,శివ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ తెలిపారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం..ఆర్డీఓ చెన్నయ్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్య నిర్వహణతో పటిష్ట చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీఓ బి.చెన్నయ్య అన్నారు. వేములపల్లి గ్రామపంచాయతీ దుర్గానగర్ లో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను ఆకస్మికంగాపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు గాను ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేకపారిశుధ్య కార్యక్రమంలో గ్రామాల్లోని పరిశుధ్యపనులను ప్రత్యేకదృష్టితోపూర్తిచేయాల న్నారు. గ్రామాల్లో విధులను శుభ్రం చేసి మురుగునీటీ కాల్వలలోపూడికను తీసి గుంతలనుపూడ్చివేసిఎక్కడ నీరునిల్వకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలచొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస శర్మ, ఎంపీడీఓ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ హస్పటళ్లలో మౌలిక వసతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ హస్పటళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి మెడికల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలలో, సబ్‌సెంటర్లలో మౌలిక వసతులు, అత్యవసరంగా కావాల్సిన పరికరాలు, కావలసిన వస్తువులను సమకూర్చాలని ఆఏశించారని, అందుకనుగుణంగా ప్రతిపాదనలు సత్వరమే సిద్ధం చేసి అందిచాలని కలెక్టర్ సూచించారు. పిహెచ్‌సీలలో మీటింగ్ హాల్, డాక్టర్లు, స్టాఫ్ నర్సులకు విశ్రాంతి రూములు, ఇమునైజెషన్, వ్యాక్సిన్స్ నిల్వ ఉంచడానికి ఐఎల్ఆర్ రూమ్స్‌లను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలోని పీహెచ్‌సీ, సబ్ సెంటర్‌లు మొత్తం 61 సెంటర్లకు ఉపాధి హామి కాంపోనెంట్ నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శారద, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, జిజియస్ సూపర్డెంట్ మురళి ధర్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు పీహెచ్సీ, సబ్ సెంటర్ల డాక్టర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## ఖబర్దార్ బాల్క సుమన్



వార్త 5లో

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం, 9 ఫిబ్రవరి 2024 పేజీలు : 8

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ హరిచందన దాసరి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాబోయే ఐదు నెలలు అప్రమత్తంగా ఉంటూ త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ పట్టణంలోని పానగల్ లోని మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ సందర్శించి నీటి సరఫరా ప్రణాళిక గురించి తెలుసుకున్నారు.అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా సురక్షిత త్రాగు నీటి సరఫరా బల్క్ వాటర్ సరఫరా చేయాలని అన్నారు. ప్రతి రోజూ నీటి సరఫరా జరిగేలా ప్రణాళిక రూపొందించాలని చేయాలని అన్నారు. ఇంట్రా విలేజి లీకేజీ.లు అరికట్టాలని అన్నారు.త్రాగు నీటి సమస్య ఎస్.డి.ఎఫ్.నిధులు నుంచి ఖర్చు చేయాలని అన్నారు.త్రాగు నీటి సమస్య పై ఎవ్వరూ ఫోన్ చేసిన సమస్య పరిష్కారం చేయాలని,లేనిచో చర్యలు తప్పవని...మిగతా 2లో



## లబ్దిదారుల క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలి

వార్త 8లో



## గమ్ చలో బీసీ చలో అభియాన్ ప్రారంభం

వార్త 8లో

## గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన సీఈవో...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

వెంకటాపుర్ గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం పనులని సిద్దిపేట జిల్లా పరిషత్ సి ఇ ఓ. ఆకస్మికంగా పనులని మరియు రికార్డ్స్ నీ తనిఖీ చేశారు. పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమం లో గ్రామ ప్రత్యేక అధికారి వి ప్రభాకర్ రావు మరియు పంచాయితీ కార్యదర్శి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధుపై ప్రభుత్వం మౌనం వీడాలి



**తక్షణమే గ్రౌండింగ్ ప్రారంభించాలి**
**మిగతా సంక్షేమ పథకాల లాగానే దళిత బంధును కొనసాగించాలి**
**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

దళిత బంధు విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అధికారులు పేదరిక రేఖకు దిగువన ఉన్న దళితులను దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళిత బంధు ప్రక్రియను ప్రారంభించాలనే డిమాండ్ తో గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ...మిగతా 2లో



## సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద సిసి రోడ్డు పనులు ప్రారంభం

వార్త 8లో

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి





(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,మిషన్ భగీరథ,ఎస్.ఈ.వెంకటేశ్వర్లు,ఈ.ఈ.వంశీ కృష్ణ, ఏఈ సంతోష్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి, ఏఈలు త్రాగు నీటి ఎద్దడి లేకుండా సమన్వయంతో పరిష్కరించుకోవాలని అన్నారు.

# మల్లారెడ్డి యూనివర్సిటీ ముందు విద్యార్థి సంఘాలు ఆందోళన

**పాల్గొన్న ఎన్ ఎస్ యు ఐ,**
**ఎబివిపి విద్యార్థి సంఘాలు...**
**గత రాత్రి ఎబివిపి విద్యార్థి నాయకులపై కళాశాల సెక్యూరిటీ ముష్టి ఘాతుకం పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు..**
**కళాశాల ముందు దుండిగల్,సూరారం ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో బందోబస్తు..**
**మల్లారెడ్డి యూనివర్సిటీ సెక్యూరిటీ దాడిలో గాయపడ్డ ఎబివిపి కార్యకర్త..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మల్లారెడ్డి యూనివర్సిటీ యాజమాన్యం వైఖరికి నిరసనగా గురువారం మధ్యాన్నం యూనివర్సిటీ ముందు ఎన్ ఎస్ యు ఐ,ఎబివిపి విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగాయి, ఫీజుల రూపంలో విద్యార్థినిల దగ్గరనుండి లక్ష్యల రూపాయలు దండుకుంటు కలుషిత ఆహారంతోపాటు,విద్యార్థులను వేధిస్తున్న యాజమాన్యం నిరంకుశ వైఖరి నశించాలంటూ విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి,ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీస్ లు పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.అర్ధరాత్రి వరకు సాగిన విద్యార్థుల ఆందోళన.మల్లారెడ్డి యూనివర్సిటీ హాస్టల్ లో గత రాత్రి భోజనం లో బొద్దెంకలు,బల్లి పడి పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో హాస్టల్ ముందు విద్యార్థినిలు అర్ధరాత్రి వరకు ఆందోళన చేపట్టినట్లు సమాచారం,విద్యార్థి సంఘాల నాయకులను లోపలికి రాకుండా అడ్డుకోవడంతో రాత్రి గేటుబైటా విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు,ఆందోళన చేపడుతున్న ఎబివిపి విద్యార్థి సంఘాల నాయకులపై యూనివర్సిటీ సెక్యూరిటీ దాడిచేసి గాయపరిచారు,రాత్రి జరిగిన సంఘటనకు ఉదయం ఆందోళనలో విద్యార్థినులు పాల్గొనక పోవడంతో యూనివర్సిటీ ఇంఛార్జ్ ప్రవీణ్ రెడ్డి విద్యార్థినిలున భయపెట్టి ప్రలోబాలకు గురిచేసి సమస్య సద్దుమణిగేలా చేసినట్లు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.గత రెండు మాసాల క్రితం విద్యార్థినిలున కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురికావడంతో గుట్టుచప్పుడు కాకుండా మల్లారెడ్డి ఆసుపత్రిలో వైద్యం చేయించినట్లు వారు ఆరోపించారు.

**ఎబివిపి కార్యకర్తలపై దాడి,తీవ్రగాయాలు**

మల్లారెడ్డి యూనివర్సిటీ లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు



అస్వస్థతకు గురయ్యారన్న సమాచారంతో ఎబివిపి,ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల నాయకులు యూనివర్సిటీ దగ్గరకు వెళ్లి ఆందోళన చేపట్టే ప్రయత్నం చేయడంతో విద్యార్థి సంఘాల నాయకులను యూనివర్సిటీ లోకి అనుమతించక పోవడంతో ఎబివిపి నాయకులు జిల్లా కన్వీనర్ నగేష్ ఆధ్వర్యంలో గెట్ ముందే ఆందోళన చేపట్టినట్లు సమాచారం,ఆందోళన చేస్తున్న ఎబివిపి విద్యార్థి నాయకులపై కళాశాల సెక్యూరిటీ ముష్టి ఘాతుకానికి దిగి పలువురిని గాయపరచగా స్థానికంగా ఉండే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిచ్చ చేయించినట్లు సమాచారం,విద్యార్థి సంఘాల ఫిర్యాదుతో పెట్ బషీరాబాద్ పోలీస్ లు కేసు నమోదు చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.

**మేడ్చెల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ..**

మల్లారెడ్డి యూనివర్సిటీ లో ఫుడ్ పాయిజన్ సంఘటన సమచారం తెలియడంతో మేడ్చెల్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేంద్ర హాస్టల్ లో గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించారు,దిశ ప్రతినిధి ఆయనను వివరణ కోరగా. మల్లారెడ్డి యూనివర్సిటీ హాస్టల్ లో తనిఖీలు నిర్వహించి శ్యాంపుల్ సేకరించి ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు,శ్యాంపుల్ ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.
ఫుడ్ పాయిజన్ అన్నది కేవలం వదంతులు మాత్రమే.వీసీమల్లారెడ్డి యూనివర్సిటీ హాస్టల్ లో కలుషిత ఆహారం తిని విద్యార్థినిలు అస్వస్థతకు గురిఅయ్యారన్నది కేవలం వదంతులు మాత్రమేనని,ఎవరు అస్వస్థతకు గురికాలేదని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి ఎస్ కె రెడ్డి తెలిపారు,గురువారం విలేకరుల సామావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు,ఆయన మాట్లాడుతూ వారం రోజుల ముందు బిర్యానీ లో కోడి ఇక దర్శం ఇచ్చినట్లు తెలిపారు,మరోసారి పొరపాటు జరగకుండా చూసుంటామని విద్యార్థినిలను సముదాయించినట్లు తెలిపారు....






# దళిత బంధుపై ప్రభుత్వం మౌనం వీడాలి




(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో దళిత బందు బాధితులతో నల్లగొండ పెద్ద గడియారం చౌరస్తాలో పెద్ద ఎత్తున అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాలడగు నాగార్జున మాట్లాడుతూ దళిత బందుకు ఎంపిక కాబడిన లబ్ధిదారులకు గ్రౌండ్ ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన ప్రక్రియ మొత్తం జరిగిందని విడుదల చేసే నిధులను ఫ్రీజింగ్ చేయడం సరికాదని వారన్నారు.
నల్లగొండ నియోజకవర్గం లోని 1055 మందికి ప్రొసీడింగ్స్ కూడా ఇవ్వడం జరిగిందని,తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలి గౌరారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 270 మంది ని దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని వారన్నారు. గ్రామ కార్యదర్శుల, ఎంపీడీవోల నల్లగొండ మునిసిపల్ అధికారుల సమక్షంలో ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు.
ఎన్నికల కోడ్ వచ్చినందువలన యధావిధిగా సాగాల్సిన గ్రౌండింగ్ ప్రక్రియ ఆగిపోయినది. ఎన్నికల కోడ్ ముగిసి నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినది. ఐనా మాకు రావాల్సిన దళిత బంధు నిధులను రిలిజ్ చేయలేదన్నారు..కావునా నిధులను మంజూరు చేయుటకు వేగవంతంగా గ్రౌండ్ చేసి జీవనోపాధి పొందుటకు అవకాశం కల్పించి నిధులు విడుదల చేయాలని కోరారు.డిసెంబర్ లో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు ఏ విధంగా అయితే కొనసాగిస్తుందో అదే తరహాలో దళిత బంధు పథకాన్ని కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలను కొనసాగిస్తూ ఒక దళిత బంధు పథకం విషయమంలో ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో స్పష్టం చేయాలన్నారు. దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడానికి ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలను అగ్గిపాలు చేయకుండా ఎక్కడనైతే ప్రక్రియ ఆగిపోయిందో అక్కడనుండి పున ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అంబేడ్కర్ అభయహస్తం క్రింద 12 లక్షల రూపాయలను దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు చేసి వారి ఆదరాభిమానాలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించని యెడల దళిత బహుజన సామాజిక ప్రజా సంఘాలను కలుపుకొని దళిత బంధు బాధితుల ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి ఉద్యమంగా మలుచుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
అనంతరం ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్ళగా అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో వెనుతిరిగారు.ఈ కార్యక్రమంలో బడుపుల శంకర్,అద్దంకి రవీందర్, గాదే నరసింహ, మామిడి రమేష్, పోతేపాక నవీన్, పిచ్చయ్య ,నాగయ్య బొల్లు రవీందర్, బొల్లెద్దు నాగయ్య, సైదులు, కిన్నెర అంజి,యన్నమల్ల వెంకటేశం, మైనం నాగేందర్ ,గోలి రమేష్ ,యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం..గార్లపాటి జ్యోతి లక్ష్మి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో పారిశుధ్య వారోత్సవ కార్యక్రమాలను గ్రామాల్లో గురువారం స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పర్యటించి పరిశీలించారు. యాద్గారుపల్లి క్లస్టర్ లోని యాద్గారుపల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండాలలో పారిశుద్యం పనులను పరిశీలించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

# బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడిఒ జ్యోతిలక్ష్మి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర బంజారా ఉద్యోగుల సంఘం డైరీలు, క్యాలెండర్లను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ డైరీ క్యాలెండర్ అందరికీ ఉపయోగకరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, సైదనాయక్, మక్ల నాయక్, శ్రీనునాయక్, సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదోద్దీన్,ఎండీ.అస్లం, మంద సైదులు, జంగ లక్ష్మణ్ యాదవ్, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, మని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నికలు... .!!

## బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో....!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**



కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపురం. నాగిరెడ్డనాగిరెడ్డి పల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు అల్వాల ఎల్లయ్య, మండల అధ్యక్షులు వంచ వెంక రెడ్డిలు తెలిపారు. పడమటి కేశవపురం గ్రామ శాఖ అధ్యక్షునిగా చల్ల సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా సుండు రవి, మహిళ కమిటీ అధ్యక్షురాలుగా పోలోజు అర్చన, యూత్ అధ్యక్షునిగా కాగితం గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికగాక నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా కుక్కల రాములు, మహిళ కమిటీ అధ్యక్షురాలిగా మామిడాల లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా మునిగడప ఇంద్రయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు నల్లగొని బాలకిషన్ గౌడ్ , నిడిగొండ శ్రీనివాస్, జంగిటివిద్యనాథ్, నూకల బాల్ రెడ్డి, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, ఎండి మసూద్ ఎంపీటీసీ ఆలింపూర్, అరగొండ పరుశురాములు, మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్ రెడ్డి, రామిని మదన్, బండ కింది హరిబాబు, బంగారం క్రాంతి కుమార్, గార్లపాటి మహిపాల్ రెడ్డి, గాలి కృష్ణ, నాగిరెడ్డిపల్లి గ్రామ నాయకులు తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, పడమటి కేశపురం గ్రామ నాయకులు బొందుగుల శ్రీనివాస్ గౌడ్, నిమ్మ సంజీవరెడ్డి, ఎండి అబ్బాస్, బైని ఆంజనేయులు,గిద్దెల రవి, కొమ్ము శ్రీధర్, కాగిత వినయ్, బండారి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగిడి నరేష్. చెరుకూరి శ్రీనివాస్, కోడూరు మహాత్మ చారి, జిల్లెల్ల వీరారెడ్డి, జ్యోతి భాస్కర్, మధు, మోహన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ షురూ ..తహసీల్దార్ హరిబాబు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో రూ.500లకు వంట గ్యాస్ సిలిండర్ పథకం లబ్దిదారులను జాగ్రత్తగా, పారదర్శకంగా గుర్తించాలని తహసీల్దార్ ఎన్. హరిబాబు కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతువేదికలో జరిగిన గ్రామపంచాయతి కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అర్హులైన వారి వంట గ్యాస్ కనెక్షన్ నెంబర్ సేకరించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం లబ్దిదారులను గుర్తించాలని ఆయన అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనుల్లో నాణ్యతా పాటించాలి..

## అభివృద్ధి పనులను పరిశీలుస్తున్న కౌన్సిలర్. నవిత శ్రీనివాస రెడ్డి

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని కుత్బుల్లాపూర్ మండలం పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,10వ వార్డు కౌన్సిలర్. బొంగునూరి నవిత శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దొమ్మర పోచంపల్లి 10వ వార్డులో 30 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు,ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ 10వ వార్డులో గత 4 సంవత్సరాల కాలంలో రోడ్లు,డ్రైనేజీ పనుల రూపంలో 6 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు,గత నాలుగేళ్లలో కోటి రూపాయలకు పైగా ఎంపి నిధులు విడుదలచేసి నందుకు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పనిలో నాణ్యత,ప్రమాణాలు పాటిస్తున్నట్లు తెలిపారు...

# స్మార్ట్ సిటీ సి ఐ టి ఐ ఐ ఎస్- 2.0 ఛాలెంజ్ లో పాల్గొన్న వరంగల్, కమీషనర్ రిజ్వాన్ బాషా

### నగరం లో చేపట్టిన అభివృద్ధి పనుల పై ప్రజెంటేషన్..

### ఎంపికైతే నగరాభివృద్ధికి దక్కనున్న రూ.135 కోట్లు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

న్యూ ఢిల్లీ లో జరిగినస్మార్ట్ సిటీ సి ఐ టి ఐ ఐ ఎస్- 2.0 ఛాలెంజ్ లో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా పాల్గొన్నారు.స్మార్ట్ సిటీ మిషన్ లో భాగం గా కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సిటీ ఇన్వెస్ట్మెంట్ టు ఇన్నోవేటివ్ అండ్ సస్టైన్ (సి ఐ టి ఐ ఐ ఎస్-2.0 ఛాలెంజ్ ) ఢిల్లీ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ ఐ యు ఈ ) లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో దేశ వ్యాప్తం గా 84 నగరాలు ఎంపిక కాగా తొలి రౌండ్ లో భాగం గా ఆయా నగరాలు స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో భాగం గా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పై ప్రెజెంటేషన్, ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేసిన కొన్ని నగరాలలో నేడు నిర్వహించిన జ్యూరీ ఇంటర్వ్యూ లో 18 నగరాలను ఎంపిక చేసి ఎంపికైన నగరాలకు వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.135 కోట్లు అందజేస్తారు.

ఈ సందర్భం గా కమీషనర్ స్మార్ట్ సిటీ సి ఐ టి ఐ ఐ ఎస్- 2.0 ఛాలెంజ్ లో జ్యూరీ ముందు ప్రజంటేషన్ ఇస్తూ తెలంగాణ రాష్ట్రం లో రెండవ అతిపెద్ద, చారిత్రక నగరం గా గుర్తింపు పొందిన వరంగల్ నగరం రాష్ట్రం నుండి ఇట్టి ఛాలెంజ్ కు ఎంపికైన ఏకైక నగరమని, హైదరాబాద్ తర్వాత అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న వరంగల్ నగరానికి ఈ ప్రాజెక్ట్ లో ఎంపిక కావడం అతి ముఖ్యం అని, నగరం లో చేపట్టిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య నిర్వహణ, బయో మైనింగ్ విజయ వంతం గా అమలు చేస్తున్నామని, ఇట్టి ఛాలెంజ్ లో సత్తా చాటి ఎంపికవ్వడం అత్యంత ప్రధానం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను రిజర్వేషన్లకు దూరం చేస్తున్న మోడీ...

### టీపీసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్...!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్లో మోడీ మాట్లాడిన తీరుపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలని టీపీసిసి సభ్యులు, మహబూబాబాద్ పార్లమెంట్ సీటు ఆశిస్తున్న అభ్యర్థి డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు.2014 ఎన్నికల్లో మోడీ కాంగ్రెస్ కు ఎం సీట్లు రావు అన్ననాడే 160 సీట్లు గెలుచుకుందని,ఇప్పుడు ఎన్నికలు కాంగ్రెస్ కు 40 సీట్లు అంటున్నాడని,వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 40 కాదు 400 సీట్లు తప్పకుండా గెలుస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని మోడీ అంటున్నారని,ఎస్సీ,ఎస్టీ,బీసీ పేద ప్రజలను రిజ్వేషన్లకు దూరం చేస్తుంది మోడీ ప్రభుత్వం అన్నారు.కాంగ్రెస్ హయాంలో పబ్లిక్ సెక్టార్లు పురుడుపోసుకున్నాయని కానీ నేడు మోడీ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్లను బడా బాబులకు అమ్మకానికి పెడుతూ దేశాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పుకుంటున్నారన్నారు.మోడీ ప్రభుత్వం ఆదాయం కన్నా ఖర్చులు ఎక్కువ చూపెడుతున్నరని,టాక్స్ లు ద్వారా వచ్చేది 10 రూపాయలు అయితే పబ్లిక్ సెక్టార్ లను అమ్మకాలకు పెడుతూ 15 రూపాయలు ఖర్చు పెడుతున్నారని దేశ,రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని నిగూఢ రహస్యంను గమనించాలని కోరారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఇచ్చి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేయాలని అన్నారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి లోకి తీసుకురావాలని అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రయత్నం చేస్తే అప్పటి ప్రతి పక్ష నేత వాజ్ పేయి ఎడ్ల బండి మీద పార్లమెంటుకు వచ్చి అభివృద్ధిని అపహాస్యం చేశారని,నేడు డిజిటల్ ఇండియా అని చెప్తున్నా మోడీ ఈవీఎంలు ఏ పార్టీకి ఓటు వేసినా గానీ బిజెపి పార్టీకే పడేవిధంగా మాత్రమే డిజిటల్ ఇండియా రూపొందింది,కానీ అభివృద్ధిలో కాదని ఎద్దేవా చేశారు.ఏదేమైనా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చి అధికారం చేపట్టడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తుది ఓటర్ల జాబితా ప్రకటన....!

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య....!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం నాడు, తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జనగామ జిల్లా ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. రెండు నెలలుగా ఓటర్ల జాబితా సవరణకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చింది. కొత్త ఓటర్ల నమోదుతో పాటు డూప్లికేట్, డబ్లింగ్ ఓట్లను తొలగించడంతో పాటు ఓటర్లు తమ వివరాలు అప్డేట్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఈ ప్రక్రియ అంతా పూర్తికావడంతో తాజాగా ఓటర్ల తుది జాబితా విడుదలైంది. జిల్లావ్యాప్తంగా మొత్తం 7,48,570 ఓటర్లు ఉన్నారు. ఇందులో అత్యధికంగా 3,78,688 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 3,69,859 మంది పురుష ఓటర్లు ఉండగా ట్రాన్స్ జెండర్లు 23 మంది ఉన్నారని తెలిపారు. 01-01-2024 నాటికి అర్హత తేదీతో కొత్తగా 14,541 మంది తమ పేర్లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఇందులో పురుషులు 5454 మంది, మహిళలు 9085 మంది, ట్రాన్స్ జెండర్లు (2) ఇద్దరు ఉన్నారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటర్ల జాబితాలో నమోదు చేసుకున్న వారి సంఖ్య మొత్తం 22,023. ఇందులో పురుషులు 12,381 మంది. మహిళలు 9641 మంది ఉండగా ట్రాన్స్ జెండర్ ఒక్కరు ఉన్నారు. ఈ సందర్భంగా తుది జాబితా తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. 18 ఏళ్లు నిండిన, ఓటర్ల జాబితాలో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఈ ఓటర్ల జాబితాలో తమ పేర్లను పరిశీలించు కోవచ్చున్నారు.

# శివాలయంకు లక్ష రూపాయల స్టీల్ అందజేత

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం సర్నేని గూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని సాగు బాయి గూడెం శివాలయం నూతన మండపానికి ఫిబ్రవరి 8వ తేదీన జిల్లా నాయకులు,మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతులు లక్ష రూపాయల విలువైన స్టీలును కొనుగోలు చేసి అందజేశారు.ఈ సందర్భంగా సాగు బాయి గూడెం గ్రామ ప్రజలు ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతులకు ధన్య వాదాలు తెలిపారు.



# లక్ష్మీపురం మేజర్ కు గండి

### కీలక పాత్ర పోషించిన సర్వారం గ్రామ ఎంపిటిసి బారెడ్డి శ్రీనివాసరెడ్డి

**గరిడేపల్లి ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం న్యూస్)**

గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి వచ్చే నాగార్జున సాగర్ కాలువ మేజర్ కెనాల్ అప్పన్నపేట క్రషర్ మిల్లు దగ్గర సత్యసాయి చే బ్రిడ్జి పక్కనే ఉన్న లక్ష్మీపురం మేజర్ కెనాల్ కాలువ కు సర్వారం గ్రామానికి చెందినటువంటి కొందరు ప్రజాప్రతినిధులు ఇట్టి కాలువకు గండి పెట్టి నీటిని ఇంటికి తీసుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై రైతులు తెలిపిన వివరాల ప్రకారం అయినటువంటి సర్వారం గ్రామానికి చెందిన అధికార పార్టీ అయినటువంటి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొంతమంది రైతుల అండదండలతో ఇట్టి కెనాల్కు గండి కొట్టి క్రింది పంట పొలాల రైతులకు నీరు అందకుండా ఇలా గండి కొట్టడంపై కింది రైతులు ఇలా గండి కొట్టడంపై తీవ్రమైన ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. కాలువకు గండి కొట్టిన స్థానిక ఎంపీటీసీ బారిడి శ్రీనివాస్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇట్టి ఎన్ఎస్పి కాలువ జేఈ అయినటువంటి కురుమయ్యను కొంతమంది రైతులు ఫోన్ చేసి వివరణ కోరగా రైతులు ఫిర్యాదు పై ఎటువంటి స్పందన లేదని ఏకపక్షంగారైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి రైతుల నీటి విషయంపై భూములకు గండ్లు పెడుతున్న ఇట్టి సంఘటనపై స్థానిక ఎన్ఎస్పి కాలువ అధికారులు కింది రైతులకు నీరు అందే విధంగా తగు చర్యలు గైకొంటూ క్రింద ఉన్న చెరువులకు నీటిని అందించే దిశగా రైతులు కోరుకుంటున్నారని రైతులు కోరుకుంటున్నారు.



# ఖబర్దార్ బాల్క సుమన్

## సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు, అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకొం
## వెంటనే సీఎం రేవంత్ రెడ్డి క్షేమాపణ చెప్పాలి
## నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం
## మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**చిన్నకోదూరు ఫిబ్రవరి 8, అక్షిత న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు అసత్య ఆరోపణలు చేసిన భారాసా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన చిన్నకోడూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా మీసం మహేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో భారాసా నాయకులు ప్రజల సొమ్మును పందికోక్కుల్లా అక్రమంగా తిని ఈ రోజు కండకావరం తో కల్వకుంట్ల బానిస కుక్క బాల్క సుమన్ రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలకు తెలంగాణ సమాజం సిగ్గుపడుతుందన్నారు. వెంటనే బాల్క సుమన్ తన మాటలను వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేసారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారాసా పార్టీని గద్దే దింపిన కూడా భారాసా నాయకులు బలుపుగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. భవిష్యత్తు లో ప్రభుత్వం పై, కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు అసత్య ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్షరం,బీసీ సెల్ అసెంబ్లీ సెక్రటరీ బత్తుల మల్లేశం,బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల నాగరాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఉప అధ్యక్షులు కాలువ జగన్, %అంబఱ% మండల అధ్యక్షులు వాసరి అజయ్, సెక్రటరీ గుంజ రాజేందర్ సీనియర్ నాయకులు సిద్ధుల కుమార్ స్వామి, కోరిమి రాజు, గుడిమల్ల మల్లేశం,పన్యాల వెంకటరెడ్డి, నర్సయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.రాజేష్ మీనా



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా కేంద్రం లో గల నారాయణ జూనియర్ కళాశాల నందు జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్, సూర్యాపేట పట్టణ పోలీసు అధ్వర్యంలో విధ్యార్ధులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా హాజరై మాట్లాడినారు. సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజు, రోజుకు మితిమీరి పోతున్నాయని, వారి బారినుండి తప్పించుకోవాలంటే అవగాహనే ఒక్కటే మార్గమని, విధ్యార్థులు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఇంట్లో పెద్దవారిని అప్రమత్తం చేయాల అని సూచించారు, అనవసరంగా అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని సూచించారు. ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, డబ్బులు ఫ్రీ గా వస్తున్నాయి అంటే దాని వెనక ఏదో మోసపూరిత కుట్ర దాగి ఉందని గుర్తించాలన్నారు, సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే 1930 కాల్ చేసిగాని, ) పోర్టల్ నందు గాని రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, %ూ×% కుషలవ, సైబర్ క్రైమ్ సిబ్బంది సైదులు, మహేష్, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొతకాని కనకయ్య ఆర్థిక సహాయం....



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

మంకాల దుర్గ ప్రసాద్ తండ్రి రాజయ్య ఇటీవల గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న మొతకానీ కనకయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన వంతు సహాయంగా 3000రూపాయలను మంకాల దుర్గయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తు, మీ కుటుంబానికి భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్న మా పార్టీ సహాయం చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంకాల కనకయ్య. బిఆర్ ఎస్ కార్యకర్త గందమల్ల కనకయ్య ,కుల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# రాక్ ట్యూన్స్ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించిన ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి

**చిన్నకోడూరు ఫిబ్రవరి 8, అక్షిత న్యూస్ :**


మండల పరిధి రామునిపట్ల గ్రామంలో రాక్ ట్యూన్స్ యూట్యూబ్ ఛానల్ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి రాక్ యూట్యూబ్ ఛానల్ ప్రొఫెసర్ వెంకటాపూరం రాకేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాక్ టోన్స్ యూట్యూబ్ న్యూస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్,డిపిఓ ఉదయ్ ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్నటువంటి నిన్నే చేరాలని సాంగ్ విడుదల చేశారు. పూర్తిస్థాయిలో జీవితంలో ఎంతో గాను సక్సెస్ఫుల్ కావాలని సూచించారు. రాబోయే రోజులలో ఈ ఛానల్ పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని రాక్ టూల్స్ ఛానల్ విడుదల చేసి బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి భానుచందర్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజ, బిఆర్ఎస్వి గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, మాజీ వార్డు వార్డ్ మెంబర్ కర్ర పోచయ్య, ట్రాక్ యూట్యూబ్ ఛానల్ సభ్యులు డిపిఓ ఉదయ్ బాల్,మహేష్ ,చరణ్ ,బాబు, శంకర్ ,రమేష్ ,శశి మల్లేష్ ,కమల్, మాణిక్యం, నాగరాజ్, స్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.




# గ్యాస్ సిలెండర్ సంబంధిత సమాచారం నమోదు చేయండి: కమిషనర్ షేక్ రిజవాన్ బాషా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఖచ్చితత్వంతో కూడిన గ్యాస్ సిలిండర్ సంబంధిత సమాచారం నమోదు చేయాలని రిసోర్స్ పర్సన్లు (ఆర్ పి)లను బల్దియా కమిషనర్ షేక్ రిజవాన్ బాషా నేడోక ప్రకటనలో ఆదేశించారు. బల్దియా పరిధి లోని హనుమకొండ జిల్లా కు సంబందించి 27 వేలు,వరంగల్ జిల్లా కు సంబందించి 28 వేల అభయహస్తం దరఖాస్తుల్లో గ్యాస్ సిలెండర్ సంబంధిత సమాచార నమోదు అస్పష్టం గా నమోదు అయినట్లు గుర్తించడం జరిగిందని, అట్టి సమాచారాన్ని సరి చేయడానికి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లలో రిసోర్స్ పర్సన్లు (ఆర్ పి లు) నేటి నుండి (శుక్రవారం)క్షేత్రస్థాయిలో పర్యటించి లేదా ఫోన్ ద్వారా దాని సమాచారాన్ని సేకరించి ప్రత్యేకంగా ప్రభుత్వం సూచించిన ఆప్ లో నమోదు చేస్తారని కావున ప్రజలందరూ ఆర్ పి లకు సహకరించాలని, ఒక రేషన్ కార్డుకు సంబంధించి ఒక సిలిండర్ నమోదు మాత్రమే జరుగుతుందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు.మెప్మా సిబ్బంది, కమ్యూనిటీ ఆర్గనైజర్లు నేటి నుండి క్షేత్ర స్థాయిలో సర్వే చేసి నమోదు జరిగేలా అనునిత్యం పర్యవేక్షించాలని మెప్మా అధికారులను కమిషనర్ ఆదేశించారు.



# తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక 20 24 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి :**



తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక 20 24 సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరీ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్, గుల్ మోహర్ కాలనీ అధ్యక్షులు ఖాసీం సార్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తెల్ల హరికృష్ణ పాల్గొని తన సందేశంలో తెలంగాణ మొత్తం రాష్ట్రంలో బీసీ ఐక్యవేదిక జేఏసీ విస్తరించి ఐకమత్యం ద్వారా ఒకే గొడుగు కిందికి తీసుకొని రావాలని కోరారు. జాతీయ అధ్యక్షులు కస్తూరి గోపాల కృష్ణ జిల్లాల వ్యాప్తంగా కమిటీలు వేసి మనం బీసీల కొరకు పని చేద్దామని తెలిపారు బీసీ వికాస సమితి అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతు ఐకమత్యమే మహాబలం రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం బీసీ లందరూ తప్పక పోటీ చేసి రాజ్యాధికారం వైపు దూసుకుపోవాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. జనగణన, కుల గణన చేయాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాబోయే ఎంపీ ఎలక్షన్లో అన్ని పార్టీలు బీసీలకు 30 నుండి 50 శాతం వరకు సీట్లు కేటాయించాలని కోరారు. ఎంపీ ఎలక్షన్ల తర్వాత బీసీ రథయాత్ర చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా బీసీలను కలిసి అన్ని కుల సంఘాలను కలుపుకొని జేఏసీ ద్వారా రాజ్యాధికారం వైపు తీసుకెళ్లటానికి ప్రయత్నం చేస్తామని. అగ్రవర్ణాలు మనకు అధికారం అప్పగించరు మనమే ఏకమై మన ఓటు మనకు నినాదంతో రాజ్యాధికారం సాధిద్దామని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. బీసీ జేఏసీ తో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరు కలుపుకొని రాజ్యాధికారం వైపు దూసుకెళ్తామని భేరీ రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వికాస్ నర్సింగరావు, మధుకరాచారి, ఆర్కే సాయన్న, ఎస్సీ జేఏసీ అధ్యక్షులు నరసింహ, వెంకటేశ్వరరావు సార్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, కుమార్ యాదవ్, మధు యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బల్దియా కమిషనర్‌తో దుష్ప్రవర్తన చేసినందుకు పెరుమాండ్ల లక్ష్మణ్ పై కేసు నమోదు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా కమిషనర్ తో దుష్ప్రవర్తన చేసినందుకు పెరుమాండ్ల లక్ష్మణ్ పై కేసు నమోదు అయ్యింది. చెరువుల పరిరక్షణ కమిటీసామాజిక కార్యకర్త అని చెప్పుకుంటున్న పెరుమండ్ల లక్ష్మణ్, అట్టి సంస్థ పేరు మీద కాగితంపై సొంతంగా వారే రిజిస్టర్ అయినట్లుగా సృష్టించుకోవడం జరిగిందని, వీరికి అధికారికంగా కలెక్టర్ నుండి గాని రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని ఇతర ఉన్నతాధికారుల నుండి గాని ఏలాంటి అనుమతులు లేవని, సదరు కమిటీ పైన చెలామణి అవుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని రెగ్యులర్ గా వీరి పైన ఫిర్యాదులు వస్తున్నాయని,చెరువుల పరిధి లో గల ఎఫ్ టి ఎల్, (బఫర్ జోన్)లోపల అమాయక ప్రజల తో కొత్తగా ఇల్లు కట్టుంటున్నా యజమానులను బెదిరించి పెద్ద మొత్తం లో డబ్బులు గుంజుతు మోసం చేస్తున్నారని తమ దృష్టికి రాత పూర్వకంగా పిర్యాదులు అందాయని, సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి)కార్యక్రమం లో భాగం గా నగరం లోని రెండు చెరువుల్లో వ్యర్థాలు తొలగించాలని అధికారులను వారు కోరడం జరిగిందని, అట్టి అంశం పట్టణ ప్రగతి గ్రాంట్ కింద రాష్ట్ర పరిధి లో బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల కాంట్రాక్టర్ నుండి ఆలస్యం జరుగుతుందని తెలియజేయడం జరిగిందని,ఇట్టి సమస్య కు సత్వర పరిష్కారం చూపడానికి జిల్లా మంత్రులు, అధికారుల దృష్టి కి తీసుకువెళ్లడం వల్ల నిధుల విడుదల సులభం అవుతుందని తద్వారా వెంటనే పరిష్కారం జరుగుతుందని సూచించడం జరిగిందని,అందుకు ప్రతిస్పందన గా వారు మేమెందుకు అడగాలి? మీరెందుకు ఉన్నారు? అంటూ దురుసుగా ప్రవర్తించారు. ప్రజావాణి కార్యక్రమం లో భాగం గా ప్రజలు వరుస సంఖ్య ప్రకారం దరఖాస్తులు అందజేస్తుంటే సదరు వ్యక్తులు అట్టి క్యూ ను నెట్టుకుంటూ వచ్చి దరఖాస్తు దారులకు ఇబ్బంది కలిగించారని,ఇదే తరహా ప్రవర్తనను గత ప్రజావాణి కార్యక్రమం లో కుడా పునరావృతం చేశారని,ప్రజావాణి కార్యక్రమం అనునది ప్రజలందరికీ సమానమే అని,వ్యక్తిగత విషయాల ప్రస్తావన తెచ్చి ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడం ఒక అలవాటుగా మారిందని, పెరుమండ్ల లక్ష్మణ్ అను అతను వచ్చి బల్దియా కమీషనర్ ను ఏకవచనం తో సంబోధించడం, ప్రభుత్వ విధులను ఆటంక పర్చారని, స్మార్ట్ సిటీ సంబంధ పనుల పై ఫిర్యాదు చేస్తూ అందరి ముందు 4-5 గురు అధికారుల పేర్లను ప్రస్తావిస్తూ వీరందరూ అవినీతి పరులంటు పేర్కొనడమే కాకుండా ఉద్యోగులందరూ అవినీతి పరులని పలుకుతూ ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినేలా బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడడం చేస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని కమీషనర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో పోలీసులు ఐ పి సి 353 ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నెం. 36/2024 నమోదు చేసినట్లు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవ్వాన్ బాషా నేడోక ప్రకటనలో తెలిపారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ఏకవాక్యా తీర్మానం చేసిన 13 మంది కౌన్సిలర్లు

### సమావేశానికి హాజరు కాకుండా కొంతమంది బెదిరిస్తున్నారుబిబిబి13 మంది కౌన్సిలర్లు

### పోలీస్ శాఖ వారు భద్రత కల్పించాలని 13 మంది కౌన్సిలర్లు విజ్ఞప్తి



**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని ఆదిభట్ల మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గాను 13 మంది కౌన్సిలర్లము స్వచ్ఛందంగా ఏకవాక్య తీర్మానంతో ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ఆదిభట్ల మున్సిపాలిటీకి చెందిన చైర్పర్సన్ ,వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానాన్ని కోరుతూ కిందటి నెలలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి దరఖాస్తు చేసుకున్నాము, స్పందించిన అధికారులు ఇట్టి విషయంపై అనగా 09.02.2024 శుక్రవారం రోజున ఉదయం 10: 00 గంటలకు అవిశ్వాస తీర్మానానికి సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సమావేశానికి వెళ్ళనీయకుండా కౌన్సిలర్లను కొంతమ ంది బెదిరింపులకు గురిచేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు, కావున పోలీస్ శాఖ వారు మాకు తగిన భద్రత కల్పించి సమా వేశానికి చేరుకునే విధంగా సహకరించగలరని మా యొక్క విజ్ఞప్తి చేశారు ఆదిభట్ల మున్సిపాలిటీ పాలకవర్గం 13 మంది సభ్యులు.

# సదాచార్ ట్రస్ట్ అధ్వర్యంలో నిరుపేద వదువుకు పుస్తే, మట్టెలు అందజేత

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

భావితరాలకు మన సనాతన ధర్మం తెలియపరచడంతోపాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచారి ట్రస్టు సేవలందిస్తుందని ట్రస్టు కన్వీనర్ ఈగా దయాకర్ గుప్తా తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల సదాచార్ ట్రస్ట్ సేవ మందిర్ లో ఆర్థికంగా వెనుకబడిన సూర్యాపేటకు చెందిన దాచేపల్లి రఘు కుమార్, కవితల పుత్రిక గాయత్రి వివాహం నిమిత్తం సూర్యాపేటకు చెందిన ఈగ రామయ్య, సోమలక్ష్మి, ఈగ సతీష్ అనూష ల దంపతుల సహకారంతో మంగళసూత్రం, మట్టెలు, నూతన వస్త్రములు అందజేసి మాట్లాడారు. శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఆశీర్వచనముతో వ్యవస్థాపక చైర్మన్ సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఇప్పటివరకు తెలంగాణలో 85 మంది ఆర్థికంగా వెనుకబడిన వారికి పుస్తెలు మట్టెలు,నూతన వస్త్రములు ఇచ్చామని, అందులో ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 52 మంది వధువులకు అందజేసినట్టు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన హిందూమతం లోని కుటుంబాలకు చెందిన వారు వివాహం చేసుకొనే వదువు పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు తెల్ల రేషన్ కార్డుతో ముందుగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాచా ట్రస్టు సభ్యులు మిర్యాల శివకుమార్, ఈగ విజయలక్ష్మి, మిర్యాల కవిత, మొలుగురి పద్మ, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ వివరాలను సేకరించి ప్రత్యేక పాలన యాప్ లో నమోదు చేయాలి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



గురువారం నాడు, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం, ప్రజాపాలన దరఖాస్తుల వివరాల సేకరణ సర్వేలను, జనగామ మండలం, పెంబర్తి గ్రామం, జనగామ పట్టణం మూడో వార్డు, లింగాల గణపురం మండలం, కళ్లెం గ్రామలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం గ్యాస్ కోసం తప్పుగా నమోదు చేసిన దరఖాస్తు చేసుకున్న వారి యొక్క వివరాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి గ్యాస్ డెలివరీ రిసిప్ట్ లో ఉన్న కన్స్యూమర్ (ఖాతా నెంబర్) పూర్తి వివరాలను సేకరించి స్పష్టమైన సమాచారం ప్రజాపాలన ప్రత్యేక యాప్ లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ నెల 7 నుండి 14 వరకు నిర్వహించే (కొనసాగుతున్న) ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల కార్యక్రమాలను%ష్ట్ర% షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది ఆ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు.అనంతరం ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్స్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విస్తరణ అధికారులతో టెలికాన్ఫెరెన్స్ నిర్వహించి ప్రజాపాలన యాప్ లో నమోదు తీసుకోవలసిన చర్యల పై సూచనలు జారీ చేసారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్, జనగామ ఆర్డిఓ మురలీ కృష్ణ, డిసిఎస్ఓ రోజా రాణి, స్థానిక తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ చారిత్రక ఘటనల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం

**-ఇదంతా కేసీఆర్ వల్లే సాధ్యమైంది**

**-మరో అవకాశం ఇస్తే మళ్లీ మీ ముందుకు**

**-రాజ్యసభ లో ఎంపీ వద్దిరాజు వీడ్కోలు ఉపన్యాసం**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



రాజ్యసభ సభ్యుడిగా తన పదవీ కాలంలో చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇలాంటి అదృష్టం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆజన్మాంతం రుణపడి ఉంటానని చెప్పారు. గురువారం రాజ్యసభ లో పదవీకాలం పూర్తయ్యే సభ్యులకు సభ వీడ్కోలు పలికింది. రిటైరయ్యే సభ్యులందరికీ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ తన ఉపన్యాసాన్ని మొదలు పెట్టిన రవిచంద్ర పదవీకాలంలో సహకరించిన అప్పటి ప్రస్తుత రాజ్యసభ చైర్మన్లు వెంకయ్య నాయుడు జగదీప్ ధన్ ఖడ్ పార్లమెంటరి పార్టీ నేత కే. కేశవరావు పెట్రోలియం సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రమేష్ బిధూరి తదితరులకు రవిచంద్ర కృతజ్ఞతలు చెప్పారు.సభలో ఆయన మాట్లాడుతూ ఇరవై నెలల తన పదవీకాలంలో అటు పాత పార్లమెంట్ ఇటు కొత్త పార్లమెంట్ భవనాల్లో కూర్చునే అవకాశం దొరకడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఇదే సమయంలో రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి ఎన్నికలు రావడం.అందులో ఓటు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను.అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు పై ఇక్కడే ఇదే సభలో మా పార్టీ తరపున మాట్లాడే అవకాశం రావడం చారిత్రక సంఘటనగా భావిస్తున్న. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సమ్మక్క- సారలమ్మ గిరిజన యూనివర్సిటీ నా హయాంలో మంజూరు కావడం మరిచిపోలేని నేపథ్యం.అదే చట్టంలో పేర్కొన్న విధంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ లోని ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం హామీల అమలుపై దృష్టి సారించాలని బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు పర్చాలని ప్రధాని నరేంద్ర మోడీ ని కోరారు. కేంద్రం నుంచి నిధుల మంజూరులో రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ చివరలో అధినేత కేసీఆర్ మళ్లీ తనను ఆశీర్వదిస్తే ఇదే సభలో తిరిగి అడుగిడుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ వద్దిరాజు రవిచంద్ర తన ఉపన్యాసాన్ని ముగించారు.

# ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ అభినందనీయం

**-ప్రధాన ఉపాధ్యాయులు రమేష్**

**-టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థులలో సృజనాత్మక తను వెలికితీసేందుకు భయాన్ని తగ్గించేందుకు యస్ యఫ్ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు.నేలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్ధులు ఈ ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పట్టణ మండల స్థాయిలో 15-17 వరకు పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ఎవరి పాఠశాలల్లో వారికి నిర్వహిస్తామని అని తెలియజేశారు.ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను పరీక్షల పైన వారికున్న భయాన్ని పోగొట్టేందుకే జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షకు ధీటుగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని పట్టణ మండల స్థాయిలో మండలానికి టాప్ ఐదుగురిని ఎంపిక చేసి జిల్లా స్థాయి టెస్ట్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చెరుకుపల్లి రాజు షేక్ మౌలానా హరీష్ గణేష్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షునిగా లకావత్ రమేష్.

**అదిలాబాద్ బ్యూరో అక్షిత :-**



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా లకావత్ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఆత్రం రాము పట్నాపుర్, శ్రీనివాస్ (మంచిర్యాల), సంతోష్ (నార్నూర్), రెడ్యానాయక్ (నిర్మల్), జనరల్ సెక్రటరీలుగా - మడావి మాణిక్ రావు ఉట్నూర్, రామేశ్వేర్ (మంచిర్యాల), గౌరవ అధ్యక్షులుగా ు గంగారం గాదిగూడ, ఆత్రం తుకారం కెరమెరి, ప్రచార కార్యదర్శులుగా ు- దత్తు, మనోజ్ ,నాందేవ్, మడావి సీతారాం ఏ.బి.ఎన్.బోథ్ నియోజక వర్గ ప్రతినిధి (ఇచ్చోడ), ట్రెజరీగా వసంత్ (ఉట్నూర్) , జాయింట్ సెక్రటరీలుగా ు మేస్త్రం రాము, రాథోడ్ గణేష్, మడవి సురేష్, మేస్త్రం రవి (అంకోలి), ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లుగా రవికిరణ్ జాదవ్, ఎల్ .రవీందర్ లు ఎన్నుకోబడినట్లు నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు తెలిపారు.

# జనంకోసం' ఫిర్యాదుతో గంగారం పెద్ద చెరువులో ఆక్రమణను తొలగించిన రెవెన్యూ అధికారులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గంగారం పెద్ద చెరువు ఆక్రమణపై జనంకోసం చేసిన ఫిర్యాదుపై శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు స్పందించి గురువారం నిర్మాణాన్ని తొలగించారు. ఈ సందర్భంగా జనంకోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి మాటాడుతూ%ా%అనేక నిర్మాణాలు ఇంకా మిగిలి ఉన్నాయని వాటన్నింటిని తొలగించాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ టీం, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ సిబ్బంది మరింత కఠినంగా వ్యవహరించి చెరువులోని ఆక్రమణలను పూర్తిగా తొలగించి పుణరుద్ధరించాలని జనం కోసం డిమాండ్ చేస్తున్నది. డబ్బులకు, ప్రజాప్రతినిధుల వత్తిడికి లొంగుతున్న అధికారులు ఒళ్లు దగ్గర పెట్టుకొని అనుమతులు ఈయాలని జనం కోసం సూచిస్తున్నది. చెరువులో గతంలో అనుమతి ఇచ్చిన అధికారులను, భవిష్యత్తులో ఇచ్చే అధికారులను జనంకోసం తగిన గుణపాఠం వచ్చేలా వెంటాడుతుందని కసిరెడ్డి భాస్కరరెడ్డి హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన**

**- గ్రామ శాఖ అధ్యక్షులు మండల రవి యాదవ్**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చెప్పు చూపిస్తూ కొడుతానని అనడం సరైన పద్ధతి కాదని మండలంలోని దామెర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మండల రవి యాదవ్ మండిపడ్డారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురుసుగా మాట్లాడడం చెప్పు చూపియ్యడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఖబర్దార్ బిడ్డ మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడడం నేర్చుకో లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు అడుగడుగునా మిమ్మల్ని బయట కూడా తిరగనియ్యకుండా అడ్డుకుంటారని ఆయన హెచ్చరించారు. అనుచిత వాక్యాలు వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన హెచ్చరించారు.



# గమ్ చలో బీస్తీ చలో అభియాన్ ప్రారంభం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గమ్ చలో బీస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేలకొండల్లి మండలం అనాసాగరం గ్రామం లో 266 బూత్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరిస్తూ మరొక సారి మోడీ సర్కార్ అనే నినాదం తో వివరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా కురు వృద్ధులు తాటికొండ పిచ్చయ్య దంపతులను శాలవతో సత్కరించారు. పల్లె ప్రకృతి వనంలో పని చేయు వారిని కలిసి వారితో విశ్వాకర్మ యోజన కిసాన్ సామాన్ నిధి సుకన్య యోజన అటల్ జి పెన్షన్ యోజన ముద్ర యోజనలను వివరించటం జరిగింది. ఆ గ్రామస్తులు ఎంతో ఆదరంగా నరేంద్ర మోడీ పథకాలను తెలుసుకొని ఈ సారి భారతీయ జనతా పార్టీ ని గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా చావా కిరణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు బూత్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్ సురేపల్లి జ్ఞాన రత్నం గిరిజన మోర్చా రామావత్ దేవుల నాయక్ యువ మోర్చా మండల అధ్యక్షుడు తోగటి నాగాచారి గ్రామ నాయకులు గోనుగుంట్ల పాల్గొన్నారు.

# రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్ధిదారుల క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్ధిదారుల క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో గ్యాస్ సిలిండర్ పథకం క్షేత్ర తనిఖీలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ అందించేందుకు లబ్ధిదారుల క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో ఈ పథకం కొరకు 3 లక్షల 20 వేల 605 దరఖాస్తులు రాగా ఒక లక్షా 70 వేల 655 రేషన్ కార్డ్ డాటాబేస్ తో మ్యాపింగ్ అయివున్నట్లు ఆయన తెలిపారు. మిగులు ఒక లక్షా 49 వేల 950 దరఖాస్తులపై క్షేత్ర తనిఖీలు చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్ గా దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 34 మంది గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నట్లు ప్రతి వినియోగదారుడు గ్యాస్ కనెక్షన్ ను ఆధార్ తో లింక్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషయం నమోదు చేయాలన్నారు. లబ్ధిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష లో జెడ్పి సిఇఓ అప్పారావు డిపిఓ హరికిషన్ జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ ఎస్డీసి ఎం. రాజేశ్వరి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత జిల్లా సంక్షేమ అధికారిణి సుమ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎస్వో అంకుర్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఎస్వో విమల్ డిస్ట్రిబ్యూటర్లు కిరణ్ మనోజ్ వాసు నగేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ మినీ జాతరలో వనదేవత ను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు వంతెన పక్కన ఉన్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం వద్ద దేవస్థానం పూజారి ఉప్పిసాయి ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ మినీ జాతర సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి పాల్గొని వనదేవత మూర్తులను దర్శించుకుని మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడారం జాతర లాగా తలపిస్తున్న ఈ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని అన్నారు. వచ్చిన



భక్తులకు ప్రజలపై అమ్మవార్ల అనుగ్రహం ఎల్లవేళల్లో ఉండాలని ఆకాంక్షించారు. దాతలు ఫణీంద్ర సహకారంతో సుమారుగా 2000 మంది దాకా పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాళం సతీష్ పోలూరి రమేష్ షేక్ జానీమియా శబరి స్వామి చౌదరి ఓరుగంటి లైలా బాబు చౌదరి శ్రీను స్వామి చౌదరి వెంకీ స్వామి చౌదరి సైదులు స్వామి చౌదరి త్రిపుర కళ స్వామి చౌదరి సాయి మేరీ మాలక పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద సిసి రోడ్డు పనులు ప్రారంభం

**చేర్యాల, ఫిబ్రవరి 8 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ 3వ వార్డు పరిధిలోని బురాన్ మియా తోట కాలనీ సమీపాన ఉన్న సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి మరియు స్థానిక వార్డు కౌన్సిలర్ మంగోల్ చంటి తో కలిసి ఐదు లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు పశ్చిమడ్ల సతీష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ముత్యాల నాగేశ్వరరావు, మేనేజర్ ప్రభాకర్, మున్సిపాలిటీ సిబ్బంది, మరియు నాయకులు అంకు గారి శ్రీధర్ రెడ్డి, మెడిశెట్టి శ్రీధర్, తదితర నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డెలివరీ బాయ్ ముసుగులో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన మాదాపూర్ జోన్ పోలీసులు




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ డిసిపి వినిత్ నిందితుడు వివరాలను వెల్లడించారు.. కొండాపూర్ లో నివాసం ఉంటున్న మారం పవన్ కుమార్ అలియాస్ పచ్చ పవన్ , ఆదర్శ కుమార్ సింగ్ కొండాపూర్ లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న సమయంలో ఏస్ఓటి పోలీసులు మరియు మాదాపూర్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది..నిందితులు యువకులను లక్ష్యంగా చేసుకోని బెంగుళూరు నుంచి ఎం.డి.ఎం ఏ డ్రగ్స్ విశాఖ సరిహద్దుల్లో నుంచి గంజాయి తేచ్చి నగరంలో విక్రయిస్తున్నట్లు తేలిపారు..నిందితుల నుంచి ఎనిమిది లక్షల రూపాయల విలువ చేసే 21 గ్రాముల ఎం.డి.ఎం ఏ డ్రగ్స్ 800 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నగరంలోఎవరెవరికి ఈ డ్రగ్స్ గంజాయి విక్రయించారు అని ఆరా తీస్తున్నారు.

# ఖమ్మం నగరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం వెంకటేశ్వర నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఖమ్మం నగరపాలక



సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డయాగ్నోస్టిక్ హబ్ కి రోగుల నుండి పరీక్షల నిమిత్తం సేకరిస్తున్న రోజువారి శాంపిల్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడి రిజిస్టర్ పరిశీలించి ఎంత మందికి ఏ ఏ రకాల మందులు ఇస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి వివరాలు కేంద్రంలో ప్రదర్శించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. కుక్క పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.